అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 18 జనవరి 2025 పేజీలు : 04

# 'స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్'లో ప్రజల పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలి

## -జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత శాఖల అధికారులు

**శ్రీసత్యసాయి జిల్లా, జనవరి 17, ప్రభాతవార్త ప్రతినిధి:**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛదివాస్ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌నుండి సంబంధిత జిల్లా హెచ్వోడీ లతో మరియు మున్సిపాలిటీ కమిషనర్లతో, ఎమ్మార్వోలతో, ఎంపీడీలతో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్" కార్యక్రమాల అమలపై ముందస్తు ఏర్పాట్లపై అధికారులకు సూచనలు జారీ చేశారు. దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో నెలలో ఒక శనివారం "స్వచ్ఛత" కోసం అంకితం కావాలని ఇకపై ప్రతి మూడో శనివారం "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్" కార్యక్రమాన్ని భారీ స్థాయిలో నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 18వ తేదీన కడప జిల్లా మైదుకూరులో రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ప్రారంభించనున్న ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించేందుకు రాష్ట్ర స్థాయి నుండి గ్రామ స్థాయి అధికారుల వరకూ ప్రతి ఒక్కరూ అంకితభావంతో భాగస్వామ్యులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఇందులో సత్ఫలితాల కోసం ఈ నెల నుండి వచ్చే 12 నెలల పాటు నెల కొక థీమ్ తో 12 మాసాలకు 12 థీమ్‌లతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. జనవరి మాసంలో న్యూ ఇయర్ క్లీన్ స్టార్ థీమ్ తోను, ఫిబ్రవరి మాసంలో సోర్సు రిసోర్సు థీమ్‌తోను, మార్చిలో అవాయిడ్ సింగిల్ యూజ్ ప్లాస్టిక్స్ - ప్రమోట్ రీయూజబుల్స్ థీమ్ తోను, ఏప్రిల్‌లో ఈ చెక్ థీమ్ తోను, మేలో నీరు మీరు థీమ్ తోను, జూన్ లో బీట్ ది హీట్ థీమ్ తోను, జులైలో ఎండింగ్ ప్లాస్టిక్ పొల్యూషన్ థీమ్ తోను, ఆగస్టులో మాన్ సూన్ హైజనిక్ థీమ్ తోను, సెప్టెంబరు లో గ్రీన్ ఏ.పి. థీమ్ తోను, అక్టోబరులో క్లీన్ ఎయిర్ థీమ్ తోను, నవంబరులో పెర్సనల్ కమ్యునిటీ హైజిన్ థీమ్ తోను మరియు డిసెంబరు మాసంలో ఆపర్చునిటీస్ ఇన్ ఇన్విరాన్మెంట్ థీమ్ తోను ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పర్యావరణ పరిరక్షణ అంశంలో కమ్యునిటీ ఎంగేజ్ మెంట్ ను ప్రోత్సహించడం, పరిశుభ్రమైన వాతావరణం ద్వారా ప్రజారోగ్య పరిరక్షణ, పర్యావరణంపై కాలుష్య ప్రభావాన్ని తగ్గించడం, పర్యాటకులు, యాత్రికులు, పెట్టుబడిదారులను మరింత ఆహ్వానించే విధంగా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడం, ఆర్థిక ప్రయోజనాలను మెరుగుపర్చడం పిల్లలు, భవిష్యత్ తరాల వారికి పర్యావరణ పరిశుభ్రతపై అవగాహన కల్పించడం అనే లక్ష్యాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిదులను, అన్ని వర్గాల ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యులను చేయడంతో పాటు పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ కీలక భూమిక పోషించాల్సి ఉందన్నారు. రాబోయే ఒకటో తేదీన ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, జిఎస్‌డబ్ల్యూఎస్ సిబ్బందితో సమన్వయం చేసుకుని ఇంటింటికీ వెళ్లి అన్ని పెన్షన్లను పంపిణీ చేయాలి. తప్పిపోయిన పౌరులు/ఉద్యోగుల డేటా అందరు ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు రేపు సాయంత్రం తహశీల్దార్లతో సమన్వయం చేసుకుని తప్పిపోయిన పౌరుల డేటాను క్లియర్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో, డిప్యూటీ జడ్పీ సీఈఓ వెంకటసుబ్బయ్య, డిపిఓ సమత, డిఆర్‌డిఏ పిడి నరసయ్య, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ సుధాకర్ రెడ్డి, డి సి హెచ్ ఓ తిపేంద్ర నాయక్, కోపరేట్ అధికారి కృష్ణ నాయక్, జిల్లాలోని అన్ని శాఖల హెచ్‌ఓడిలు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం ప్యాకేజీ.. చంద్రబాబు సాధించిన ఘనతే

**- విశాఖ ఉక్కు విషయంలో వైసిపి అసత్యప్రచారాలు చేసింది - ఏపి ప్రయోజనాలు కాపాడటంలో చంద్రబాబు ముందుంటారు**

**- కేంద్ర ప్యాకేజీపై ఎమ్మెల్యే దగ్గుపాటి హర్షం - ఇక్కడ సీఎంగా ఉన్నది చంద్రబాబు.. విశాఖ ఉక్కు పదిలంగా ఉంటుంది**



ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**అనంతపురం అర్బన్, జనవరి 17 ప్రభాతవార్త**
విశాఖ ఉక్కుపై ఏపి ప్రజలకు అనుమానాలు..కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్యాకేజీతో తొలగిపోయాయని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. విశాఖ ఈ ప్లాంట్‌ను ఆదుకోవడానికి కేంద్ర ప్రభుత్వం రూ.11,440 కోట్లతో ప్యాకేజీ ప్రకటించడంపై ఎమ్మెల్యే దగ్గుపాటి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశ్వారు. గతంలో వైసీపీ ప్రభుత్వం నిర్వాకం వల్ల విశాఖ ఉక్కు పరిశ్రమకు ఉనికికే ప్రమాదం వచ్చి పడిందని, దీనిపై ప్రజలకు తీవ్రంగా నెలకొందన్నారు. ఎన్నో పోరాటాలతో తెలుగులో విశాఖ ఉ క్కు పరిశ్రమ సాధజంచామని, దానిని పురోగతి వైపు నడిపించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు మ ఒదటి నుంచి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. విశాఖ ఉక్కు అంటే కేవలం పరిశ్రమ మాత్రమే కాదని, ఆంధ్రుల హృదయాల్లో ఈ పరిశ్రమకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఎన్నికల ముందు విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుతామని హామీ ఇచ్చామని దానిని ఇప్పుడు నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకి దక్కుతుందన్నారు. కేంద్రం నుంచి నిధులు సాధజంచడంలో ఈ ప్రభుత్వం ఎలా పని చేస్తుందన్నది ఏడు నెలలుగా చూస్తున్నారని దగ్గుపాటి వ్యాఖ్యానించారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్యాకేజీ పూర్వ వైభవం తీసుకొస్తారని, ఇది రానున్న రోజుల్లో ఏపి ప్రజలు చూస్తారన్నారు. గత ఐదేళ్లలో జగన్ చేసిన నిర్వాకాల వల్ల అనేక వ్యక్తులు దెబ్బతిన్నాయని, దీనిపై ప్రజల్లో కూడా చాలా భయంతోనే నెలకొని ఉండేదన్నారు. ఇక ఏపి ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబునాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి వేగంగా ఉంటుందని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు.

# జిల్లా మానసిక ఆరోగ్య బృందంచే మాదక ద్రవ్యాలపై పాఠశాల, కళాశాలల్లో అవగాహన కల్పించాలి

**- నాశముక్తి భారత్ అభియాన్ యాప్‌లో అవగాహన కార్యక్రమాలు అప్‌లోడ్ చేయాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్**





మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ , హాజరైన అధికారులు

**అనంతపురం కలెక్టరేట్, జనవరి 17 ప్రభాతవార్త**
జిల్లా మానసిక ఆరోగ్య బృందంచే మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలపై పాఠశాల, కళాశాలల్లో మరింత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎన్‌సిఓఆర్‌డి జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరానికి సంబంధించి ప్రణాళికలు తయారు చేయాలని డిఎంహెచ్ఓ, మానసిక ఆరోగ్య అధికారులకు సూచించారు. వైద్యఆరోగ్యశాఖవారు అనంతపురంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పూర్తిస్థాయి డి-అడిక్షన్ వార్డును ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ వార్డుకు సంబంధించి పూర్తి స్థాయిలో సిబ్బంది సామాగ్రి ఎంత కావాలో నివేదికలను తయారు చేయాలని ఆదేశించారు. కెజిబివి పాఠశాలల్లో పూర్తిస్థాయిలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే పాఠశాలలు, కళాశాలల్లో సాంకేతిక కళాశాలలు, యూనివర్సిటీ తదితర ప్రతేశాల్లో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను అనునిత్యం పనిచేసే విధంగా చూసి డేటాను భద్రపరిచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అడిషనల్ ఎస్‌పి రామ్మూర్తి మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో ఈ మధ్యకాలంలో రెండు ఎన్‌డిపిఎస్ కేసులు నమోదు చేశామని, ఈ రెండు కేసుల్లో మొత్తం 14 మంది నిందితులను అరెస్ట్ చేసి జ్యుడీషియల్ కస్టడీకి పంపామని వారి నుండి 7,270 కిలోల గంజాయి, ఒక స్విఫ్ట్ కారును స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ గంజాయి భువనేశ్వర్ నుండి వైజాగ్‌వకు వచ్చి అక్కడ ఇనుండి గుంతకల్లుకు తీసుకరావడం జరిగిందని ఆయన తెలిపారు. గంజాయి రవాణా చేసే వారేకాకుండా వినియోగదారులపై కూడా చట్టానికి అనుసరించి వారిపై కూడా చర్యలు తీసుకోవాలని వినియోగదారుడు వున్నంతకాలం రవాణా జరుగుతునే వుంటుందని కావునా వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. నాశ ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమం ద్వారా అక్రమ మాదక ద్రవ్యాల రవాణా, దుర్వినియోగం సంబంధిత సమస్యలపై జిల్లాలో అవగాహన సదస్సులు ర్యాలీలు పాఠశాలలు, కళాశాలల్లో సాంకేతి కళాశాలల్లో యూవవర్సిటీల్లో మాదకద్రవ్యాలపై జరుగు నష్టాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ తెలియచేశారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మలోల, అనంతపురం ఆర్డీఓ కేశవనాయుడు, డిటిసి వీర్రాజు, వ్యవసాయశాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఐసిడిఎస్ పిడి వనజా అక్కమ్మ, సాంఘిక సంక్షేమశాఖ జెడి ప్రతాప్‌సూర్యనారాయణరెడ్డి, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూకొఠారి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి రామసుబ్బారెడ్డి, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, డిఇఓ ప్రసాద్‌బాబు, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి వినోద్, ఇంటర్మీడియట్ బోర్డు ఆర్ఐఓ వెంకటరమణనాయక్, డిఎంహెచ్ఓ డాక్టర్ ఈబి.దేవి, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, రైల్వే, అటవీశాఖ, వైద్య ఆరోగ్యశాఖ, పాలిటెక్నిక్, జెఎన్‌టియు అధికారులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కట్టుకున్నవాడే కాలయముడయ్యాడు..!

**- తాడిపత్రిలోని హేమాద్రి లాడ్జిలో దారుణ హత్య - భార్యను పంచాయితీకని పిలిచి ప్రాణాలు తీసిన భర్త**





భర్త చేతిలో హతమైన భార్య పుష్పావతి(35), విచక్షణ రహితంగా నరికివేతకు గురైన పుష్పావతి





పుష్పావతి మృతదేహాన్ని తరలిస్తుండగా గుమిగూడిన బంధువులు, స్థానికులు, భార్యతో కలిసి ఉన్న వెంకటేశ్వరరెడ్డి(పాత చిత్రం)

**తాడిపత్రి,జనవరి 17, ప్రభాతవార్త:**
కట్టుకున్నవాడే కాలయముడై భార్యపై దారుణ హత్యకు పాల్పడిన సంఘటన శుక్రవారంతాడిపత్రి పట్టణంలో చోటు చేసుకుంది. పోలీసులు, బంధువులు తెలిపిన మేరకు వివరాలు..తాడిపత్రి మండలం బందార్లపల్లికిచెందిన పుష్పావతిని ఆమె తల్లిదండ్రులు పుట్లూరు మండలం వెంగన్నపల్లికి చెందిన వెంకటేశ్వరరెడ్డికిచ్చి వివాహం జరిపించారు. వీరికి ఇద్దరు పిల్లలు కలిగేంత వరకు కలిసి కాపురం చేసిన తర్వాత 4 నెలల కిందట నుంచి మనస్పర్థలు ఏర్పడ్డాయి. దీంతోపుష్పావతి బందార్లపల్లిలోని తన తల్లిదండ్రుల వద్దే పిల్లలతో కలిసి ఉంటోంది. ఈ నేపథ్యంలో వేరుగా ఉంటున్న వెంకటేశ్వరరెడ్డితన ఆస్థిని తన ఇద్దరు పిల్లల పేరున రాసిస్తానని, పంచాయితీకి రమ్మని తన భార్యను, ఆమె తల్లిదండ్రులను, బంధువులను తాడిపత్రికి పిలిపించాడు. కూరగాయల మార్కెట్‌కు ఎదురుగా ఉన్న హేమాద్రి లాడ్జిలో పెద్దల సమక్షంలో పంచాయితీపెట్టారు.పంచాయితీ సాగుతుండగా మధ్యలోనే తన భార్య పుష్పావతితో ప్రత్యేకంగా మాట్లాడాలని గది బయటికి పిలుచుకొని వచ్చినవెంకటేశ్వరరెడ్డి తన వెంట తెచ్చుకున్న వేటకొడవలితో భార్యపై దాడికి పాల్పడ్డాడు. విచక్షణా రహితంగా నరికేసి పారిపోయాడు. అలికిడినివిన్న బంధువులు గదిబయటకు రాగానే రక్తపుమడుగులో పడిన పుష్పావతి కనిపించింది. సమాచారం అందుకున్నపోలీసులు వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించగా అప్పటికే ప్రాణాలు విడిచిందని వైద్యులు తెలిపారు. పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఓపెన్ కాని ఓబిఎంఎంఎస్ వెబ్‌సైట్...!

**- ఇప్పటి వరకు ఒక్క దరఖాస్తు కూడా రాని వైనం - గురువారానికే ముగిసిన సబ్సిడీ రుణాలు దరఖాస్తు గడువు**

**- అయినా కూడా దరఖాస్తు గడువును పెంచని వైనం - బీసీ కార్పొరేషన్ ఉన్నతాధికారుల నిర్లక్ష్యమే కారణం**

**- అన్ని పత్రాలతో సబ్సిడీ రుణాలు దరఖాస్తుకు ఎదురుచూస్తున్న బీసీ ప్రజలు**



బీసీ కార్పొరేషన్ కార్యాలయం (ఫైల్)

**అనంతపురం న్యూటౌన్, జనవరి 17 ప్రభాతవార్త**
ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ రుణాలు కోసం బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. అయితే బీసీ కార్పొరేషన్ ద్వారా ఇచ్చే సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం ఇచ్చిన గడువు గురువారానికే ముగిసింది. కానీ రుణాలు దరఖాస్తు చేసుకోవడానికి మొదటి నుంచి ఓబిఎంఎంఎస్ వెబ్‌సైట్ ఓపెన్ కాకపోవడం వలన ఒక్క దరఖాస్తు కూడా రాకపోవడం గమనార్హం.
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ప్రభుత్వంలో దిష్టిబొమ్మలుగా ఉన్న కార్పొరేషన్లకు నిధులు మంజూరు చేసింది. అందులో భాగంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బీసీ కార్పొరేషన్ ద్వారా 4301 స్వయం ఉపాధి కోసం రుణాలు, 134 జనరిక్ మెడికల్ షాపులు ఏర్పాటుకు సబ్సిడీ రుణాలను అర్హులైన బీసీ, ఈబీసీ, కమ్మ, రెడ్డి, ఆర్యవైశ్య, బ్రహ్మణ, కాపులకు ప్రభుత్వం మంజూరు చేయనుంది. సబ్సిడీ రుణాలు కోసం ఓబిఎంఎంఎస్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో ఈనెల 8వ తేదీ నుండి 16వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వం గడువును ఇచ్చింది. రుణాలకు దరఖాస్తు చేసుకోవడానికి కావాల్సిన ఆధార్ కార్డు, రేషన్‌కార్డు, కులం, ఇన్‌కమ్ సర్టిఫికెట్,, పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలను సిద్ధం చేసుకోవాలని ఉమ్మడి జిల్లా బీసీ కార్పొరేషన్ అధికారులు కూడా ఈనెల 7న పత్రికా ప్రకటన విడుదల చేశారు. అయితే ప్రభుత్వం షెడ్యూల్ ప్రకారంగా ఇచ్చిన దరఖాస్తు గడువు ఈనెల 16వ తేదీతోనే ముగిసింది. అయితే దరఖాస్తు కోసం ప్రభుత్వం షెడ్యూల్ ప్రకారంగా ఇచ్చిన గడువు గురువారంతోనే ముగియడంతో మొదటి నుంచి గడువు ముగిసేంత వరకు ఒక్క దరఖాస్తు కూడా రాలేదని అధికారులు చెబుతున్నారు. సబ్సిడీ రుణాల ద్వారా స్వయం ఉపాధి కింద కుటుంబాన్ని పోషించుకోవడానికి కూటమి ప్రభుత్వం చాలా మంచి అవకాశం కల్పించింది. సబ్సిడీ రుణాలు కోసం రోజువారీ పనులకు వెళ్లకుండా దరఖాస్తుకు కావాల్సిన అన్ని పత్రాలను, సర్టిఫికెట్లను సిద్ధం చేసుకొని సమీపంలోని నెట్‌షాపుల వద్దకు వెళ్లితే అక్కడ ఓబిఎంఎంఎస్ వెబ్‌సైట్ ఓపెన్ కాకపోవడంతో బీసీ ప్రజలు ఆవేదన చెందుతున్నారు. దరఖాస్తు గడువు ముగిసి రెండు రోజులు అవుతున్నప్పటికీ కనీసం ఇప్పటి వరకు దరఖాస్తు గడువును పెంచుతున్నట్లు ఉన్నతాధికారుల నుంచి ఎలాంటి అధికారిక ప్రకటనలు రాకపోవడంతో బీసీ ప్రజలు మనోవేధనకు గురవుతున్నారు. సబ్సిడీ రుణాలు కోసం దరఖాస్తు చేయడానికి షెడ్యూల్ విడుదల చేయకముందే ఆ వెబ్‌సైట్ ఓపెన్ అవుతుందా? లేదా? అన్నది ఉన్నతాధికారులు పరిశీలించకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనం. కనీసం ఇప్పటికైనా బీసీ కార్పొరేషన్ ఉన్నతాధికారులు నిర్లక్ష్యం వీడి సబ్సిడీ రుణాలు కోసం దరఖాస్తు గడువును వెంటనే పెంచాలని, వెబ్‌సైట్ కూడా బాగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని ఉమ్మడి అనంతపురం జిల్లాలోని బీసీ ప్రజలు కోరుతున్నారు. అయితే దీనిపై ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారన్నది వేచి చూడాల్సిందే.

**దరఖాస్తు గడువు ముగిసిన మాట వాస్తవమే : ఉమ్మడి అనంతపురం జిల్లా బీసీ కార్పొరేషన్ ఈడీ సుబ్రమణ్యం**



2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ ద్వారా 4301 స్వయం ఉపాధి కోసం, 134 జనరిక్ మెడికల్ షాపులు ఏర్పాటుకు సబ్సీడీ రుణాలను మంజూరు చేయనుంది. బీసీ, ఈబీసీ, కమ్మ, రెడ్డి, ఆర్యవైశ్య, బ్రహ్మణ, కాపుల నుండి ఓబిఎంఎంఎస్ వెబ్‌సైట్ ద్వారా సబ్సిడీ రుణాలు కోసం ఈనెల 8వ తేదీ నుండి 16వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించడానికి గడువును ఇచ్చింది. అయితే కొన్ని టెక్నికల్ సమస్యల వలన వెబ్‌సైట్ ఓపెన్ కాలేదని తెలిసింది. అయితే ఇదే విషయాన్ని రాష్ట్ర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. దరఖాస్తు గడువును పెంచి, వెబ్‌సైట్ కూడా బాగా పనిచేసేలా చర్యలు తీసుకుంటున్నాము. అయితే ఇప్పటి వరకు ఒక్క దరఖాస్తు కూడా రాలేదు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలను పండుగలా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్







మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ , హాజరైన అధికారులు

**అనంతపురం కలెక్టరేట్, జనవరి 17 ప్రభాతవార్త**
ఈ నెల 26వతేదీన నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై అన్ని శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకల కోసం పకడ్బంధీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతపురం నగరం పోలీసుపెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకలకు సకాలంలో అన్ని శాఖల అధికారులు ఏర్పాట్లు చేపట్టాలన్నారు. వేడుకులను మినిట్ టూ మినిట్ నిర్వహించేలా చూడాలని, ఎలాంటి లోటుపాట్లు ఎదురు కాకుండా చూసుకోవాలన్నారు. జిల్లా అధికారులంతా ఒక కుటుబంలా వేడుకలు నిర్వహించాలన్నారు. వేడుకల సందర్భంగా అనంతరత్న, అనంతశ్రీ, అనంతభూషణ్, అనంత విభూషణ్ లాంటి అవార్డులు కొత్తగా అందించేలా చూడాలని, ఇందుకోసం అసిస్టెంట్ కలెక్టర్‌ని నోడల్ అధికారిగా నియమించడం జరిగిందన్నారు. అలాగే క్యాడర్ వారిగా అవార్డుల కోసం అదికారులను ఎంపిక చేయాలని ఇందుకు డిఆర్‌ఒను ఇన్‌చార్జ్ అధికారిగా నియమించామన్నారు. పెరేడ్ గ్రౌండ్‌లో జడ్జీలు, ప్రజా ప్రతినిధులు, కుటుంబసభ్యులు, జిల్లా అధికారులు, ప్రజల కోసంన ప్రత్యేకంగా గ్యాలరీలను ఏర్పాటు చేయాలన్నారు. పెరేడ్ గ్రౌండ్‌ను బాగా తయారు చేయాలని పార్కింగ్ ఏర్పాట్లు చేపట్టాలన్నారు. వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. వేడుకల్లో పాల్గొన్న వారికి తాగునీటి సరఫరా చేయాలని, స్నాక్స్ అందించాలని, శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. గణతంత్ర వేడుకలను విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్ఓ ఏ.మలోల, ఆర్డీఓలు కేశవనాయుడ, వసంతబాబు, జిల్లా వ్యవసాయాధికారి ఉమామహేశ్వరమ్మ, జెడ్‌పి సిఇఓ ఆర్.రామచంద్రరెడ్డి, హౌసింగ్ పిడి శైలజ, డ్వామా పిడి సలీమ్‌బాష, డిఆర్‌డిఏ పిడి ఈశ్వరయ్య, ఐసిడిఎస్ పిడి వనజా అక్కమ్మ, డిటిసి వీర్రాజు, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, పశుసంవర్ధకశాఖ జెడి వెంకటస్వామి, ఆర్టీసి ఆర్ఎం సుమంత్ ఆర్.ఆదోని, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూకొఠారి, జిల్లా సైనిక్ సంక్షేమశాఖ అధికారి పి.తిమ్మప్ప, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, సర్వే ఏడి రూప్లనాయక్, ఏపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఇ సంపత్‌కుమార్, డిఐపిఆర్ఓ గురుస్వామిశెట్టి, పరిశ్రమలశాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్, డిఎంహెచ్ఓ డాక్టర్ ఈబి.దేవి, డిసిహెచ్‌ఎస్ డాక్టర్ పాల్‌రవికుమార్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, ఎన్‌టిఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ కిరణ్‌కుమార్, ఫిషరీస్ డిడి శ్రీనివాస్‌నాయక్, ఐసిడిఎస్ పిడి వనజ అక్కమ్మ, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి రామసుబ్బారెడ్డి, డిఇఓ ప్రసాద్‌బాబు, వివిధశాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పార్కులో చెట్లను నరికి విక్రయించిన సిబ్బందిని విధుల నుండి తొలగించాలి

**మున్సిపల్ కమీషనర్ దివాకర్‌రెడ్డికి ఫిర్యాదు చేసిన సీపీఎం నాయకులు**

రాయదుర్గం రూరల్, జనవరి 17 ప్రభాతవార్త:



మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న సీపీఎం నాయకులు

పట్టణంలోని టీచర్స్ కాలనీలో ఉన్న వైయస్ రాజశేఖర్‌రెడ్డి మున్సిపల్ పార్కులో ఉన్న చెటన్లను నరికి విక్రయించి సొమ్ము చేసుకున్న మున్సిపల్ సిబ్బంది, ఫిట్టర్ జగన్నాథ్, ఏఈ కోదండ రాముడు, రజాక్ వీరి ముగ్గురిని తక్షణం విధుల నుండి తొలగించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సీపీఎం జిల్లా కమిటి సభ్యులు బి.మల్లికార్జున, నియోజకవర్గం సిపిఐ కార్యదర్శి నాగరాజు, కార్యవర్గ సభ్యులు మధు తదితరులు మున్సిపల్ కమీషనర్ దివాకర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. పట్టణ ప్రజలకు ఎంతో ఆహ్లాదకరంగా ఉన్న పచ్చని చెట్లను నరికి విక్రయించి సొమ్ము చేసుకోవడం పై సీపీఎం నాయకులు మండిపడ్డారు. ప్రజావ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడి అక్రమంగా పచ్చనిచెట్లను నరకడంపై వారు ఆగ్రహంవ్యక్తం చేశారు. సంబంధిత మున్సిపల్‌కార్మికులను విధులనుండి శాశ్వతంగా తొలగించే వరకు ఉద్యమం కొనసాగిస్తామని సిపిఎం నాయకులు కమీషనర్‌కు విజ్ఞప్తి చేశారు. పార్కులోని చెట్లు తొలగింపు పై ఇప్పటికే వాచ్మెన్‌ను తొలగించినట్లు కమీషనర్ వారికి వివరించారు. ప్రభుత్వం పచ్చని చెట్లను పెంచడానికి కోట్లాది రూపాయలు వెచ్చిస్తుండగా కిందిస్థాయి ఉద్యోగుల సిబ్బంది ప్రజలకు ఉపయోగకరంగా ఉండే పార్కులోని చెట్లను నరకడం ఎంతవరకు సమంజసమని వారు ఆందోళన వ్యక్తం చేశారు. చెట్లను నరికిన వారిపై వెంటనే చర్యలు చేపట్టి విధుల నుంచిచి తొలగించాలని వారు వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ 29వ వర్ధంతిని జయంప్రదం చేయండి

గుమ్మఘట్ట, జనవరి 17 ప్రభాతవార్త:

నేడు(శనివారం) ఉదయం 9గంటలకు బిటి ప్రాజెక్టులో ఉన్న తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, స్వర్గీయ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని జయంప్రదం చేయాలని తెదేపా మండల కన్వీనర్ గిరిమల్లప్ప శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కావున మండలంలోని నాయకులు, తాజా మాజీ సర్పంచుల్ల, ఎంపిటిసిలు, వార్డు మెంబర్లు, అనుబంధ కమిటి సభ్యులు పాల్గొనాలని సూచించారు. అలాగే రాయదుర్గం పట్టణంలోని సీతారామాంజినేయ కళ్యాణమంతపంలో ఉదయం 11గంటలకు రక్తదాన శిబిర కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని, ఈ కార్యక్రమాలకు రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, యువనేత కాలవ భరత్‌లు పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. అందరూ ఈ కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## సంగీత స్వరాభిషేకంను జయంప్రదం చేయండి...

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 17 ప్రభాతవార్త:



సమావేశంలో మాట్లాడుతున్న వ్యక్తులు.

తెలుగు తేజం దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి మరియు స్వర్గీయ రాధాస్వామి జన్మదినోత్సవం సందర్భంగా కళ్యాణదుర్గం బ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణమంటప మునందు నేడు(శనివారం) సాయంకాలం ఆరు గంటలకు కళ్యాణి సంగీత సాహిత్య కళా సమితి ఆధ్వర్యంలో నిర్వాహకులు మాజీ సర్పంచ్, కరణం మల్లికార్జున బాబు, రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహిత చల్లా కిషోర్ చౌదరి, ఆంగ్ల అధ్యాపకులు మల్లికార్జున, జర్నలిస్ట్ లింగ ప్రసాద్, పెద్దలు చల్లా రాజశేఖర్ చౌదరి, గాయకుడు టీచర్ రామాంజినేయులు, హార్మోనిస్ట్ నరసింహులు, భగవాన్‌దాస్, రోజ్జి రాజేష్, పెన్షనర్స్ అసోసియేషన్ సెక్రటరీ తిప్పేస్వామి, స్పూర్తి నాప సరసింహులు తదితరులు సమావేశంలో మాట్లాడారు. అనంతరం వారు మాట్లాడుతూ పాటల కచేరి నిర్వహించబడునని ముఖ్యఅతిథిగా కళ్యాణదుర్గం శాసనసభ్యులు శ్రీ అమిలినేని సురేంద్రబాబు విచ్చేయనున్నారన్నారు. కావున సంగీత సాహిత్య ప్రియులు ప్రజా సంఘాలు, యువకులు, ఉద్యోగులు మరియు విశ్రాంతి ఉద్యోగులు, తప్పక పాల్గొని పాటల కచేరీ కార్యక్రమంను విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

## కుష్టు వ్యాధి నిర్ధారిత సర్వేపై శిక్షణ కార్యక్రమం

బ్రహ్మసముద్రం జనవరి 17 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ రాజేష్ కుమార్

బ్రహ్మ సముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యాధికారి డాక్టర్ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలకు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈనెల 20 వ తేది నుండి ఫిబ్రవరి 2 వ తేదీ వరకు ఆశా కార్యకర్తలు వారికి కేటాయించిన జనాభాలో ఇంటింటికీ తిరిగి లెప్రసీ సర్వే పూర్తి చేయాలని తెలిపారు. ఆశా కార్యకర్తలు ప్రతి ఇల్లు, ప్రతి వ్యక్తిని వదలకుండా సర్వే చేయాలని ఆయన తెలిపారు . శరీరంపై స్పర్శ లేని ఎర్రని రాగి రంగు మచ్చలు ఏమైనా ఉన్నాయేమో పరిశీలించి ప్రతిరోజూ రిపోర్ట్ ఇవ్వాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో సూపర్ వైజర్ రామలక్ష్మి, ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల సాధారణ సర్వసభ్య సమావేశము

కళ్యాణదుర్గం రూరల్ జనవరి 17 ప్రభాతవార్త

మండల సాధారణ సర్వసభ్య సమావేశం శుక్రవారం రోజున మండల కార్యాలయంలో ఎంపీడీవో రామచంద్ర అధ్యక్షతన నిర్వహించిన సార్వసభ్య సమావేశానికి ఎంపీపీ మారతమ్మ వైస్ ఎంపీపీలు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఆయా శాఖల అధికారులు తమ తమ మండల అభివృద్ధికి ప్రజా సంక్షేమానికి అందిస్తున్న సేవలను వివరించారు. వీటిపై ప్రజా ప్రతినిధులు పంచాయతీలలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఎంపీపీ మారతమ్మ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలు అభివృద్ధి చేయడానికి కూటమి ప్రభుత్వం సహకరించడం లేదని మండి పడ్డారు ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న అభివృద్ధి పనులకు సహకరించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అధికారులు అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే వారి పట్ల తాము కూడా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు హాజరు కాకపోవడాన్ని వారు తప్పు బట్టారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు సర్పంచులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ మారతమ్మ

# అక్రమ మద్యం వ్యాపారాలపై బాలకృష్ణ చర్యలు తీసుకోవాలి

## - వైసిపి ఇన్చార్జ్ దీపికా వేణు



మీడియాతో వైసిపి ఇన్చార్జి దీపికా వేణు

హిందూపురం జనవరి 17 ప్రభాతవార్త

హిందూపురంలో మద్యం వ్యాపారం తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకుల సిండికేట్ గా ఏర్పడి ప్రభుత్వ ఆదాయానికి తీవ్రంగా గండి కొడుతున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి దీపిక వేణు రెడ్డి విమర్శించారు. శుక్రవారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో ఉదయం ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే పిఏలు వీటిని నడిపిస్తున్నారని ఆరోపించారు. బెల్ట్‌షాపులు నిర్వహిస్తే చర్యలుతీసుకుంటామని సీఎంచంద్రబాబు చెబుతుండగా హిందూపురంలో ఇది అమలు కావడం లేదు అన్నారు. పట్టణం, గ్రామీణ ప్రాంతాల్లో టిడిపినాయకులు బెల్ట్‌షాపులు నిర్వహిస్తు కలిపి అమ్ముతున్నారని అన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే బాలకృష్ణ తన నియోజకవర్గంలో ఏమి జరుగుతుందో గమనించాలని హితవు చెప్పారు. ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువ వసులు చేసి విక్రయాలు చేస్తు మద్యం తాగే వారిని దోపిడీ చేస్తున్నారన్నారు. అక్రమ మద్యం రెండు లారీల్లో హిందూపురం కొడికొండ చెక్పోస్ట్ వద్ద పట్టుపడగా ఇంతవరకు బయటపడకుండా అధికారులపై ఒత్తిడి తెచ్చి మాయం చేశారని ఆరోపించారు. కల్లు వ్యాపారుల నుంచి ప్రతి నెల రూ. 20 లక్షలు వసూలు చేస్తున్నారని అన్నారు. ఈ మొత్తం ఎమ్మెల్యే కు తరలిస్తున్నారు అని తీవ్రంగా ఆరోపించారు. సినిమాల్లో బాలయ్య చెప్పే డైలాగులు ఒకవైపే చూడు అంటారని.. ఇక్కడ హిందూపురంలో జరుగుతున్న అక్రమాలపై కూడా దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలని సూచించారు. కొద్ది రోజుల కిందట అధికార పార్టీ నాయకుల వత్తిడితో చిలమత్తూరు మండలంలో వైసిపి కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టగా ఇప్పుడు హిందూపురం వాల్మీకి సర్కిల్ ప్రాంతానికి చెంది న వైసిపి కార్యకర్తలపై హత్యాయత్నం కేసులు నమోదు చేయడం దారుణమని విమర్శించారు. అధికారం ఎప్పుడూ ఒకరి చేతుల్లోనే ఉండదని దీన్ని గుర్తుపెట్టుకోవాలని స్పష్టం చేశారు. వైసీపీ రాష్ట్ర కురుబ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు శివకుమార్ మాట్లాడుతూ ఏపీలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడ్డాక హామీలు తుంగలో తొక్కి 8 నెలల్లో ఏమి సాధించారని ప్రశ్నించారు. పట్టణంలో 60 బెల్ట్‌షాపులు నిర్వహిస్తున్నారని విమర్శించారు. రెండు మూడు లారీల్లో అక్రమ మద్యం హిందూపురానికి తెస్తుండగా పట్టుబడిందని ఇందులో టిడిపి ముఖ్య నాయకుల పేర్లు బయటికి రాకుండా అమాయకుల పేర్లని ఇరికించారని అన్నారు. ఈ అక్రమాలకు నిజాయితీ ఎక్సైజ్ సీఐ ని బలి చేశారని అన్నారు. గోవా, మహారాష్ట్ర నుంచి తక్కువ ధరకే మద్యం తీసుకు వచ్చి ఇక్కడ అమ్ముతున్నారని అన్నారు. క్వార్టర్ బాటిల్ పై ఎమ్మార్పీ కంటే రూ. 30 అధికంగా అమ్ముతుంటే ఏమి చేస్తున్నారని అధికారులను ప్రశ్నించారు. హిందూపురంలో కల్తీ మద్యం ఏరులై పారుతూ ఉంటే ఎమ్మెల్యే బాలకృష్ణకు బాధ్యత లేదా అని ప్రశ్నించారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జబివుల్లా, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నాగమణి, శ్రీరామారెడ్డి, మండల కన్వీనర్ రాము, లేపాక్షి కన్వీనర్ నిస్సార్, కౌన్సిలర్లు ఆసిఫ్, మల్లికార్జున, గిరి, మనోజ్, అయూబ్, శబరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు ముద్దాయిలు అరెస్టు

హిందూపురం టౌన్ జనవరి 17 ప్రభాతవార్త



వివరాలు వెల్లడిస్తున్న సిఐ

హిందూపురం రూరల్ అప్గ్రేడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో దుకాణాలలో చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు ముద్దాయిలను అరెస్టు చేసినట్లు శుక్రవారం హిందూపురం అప్గ్రేడ్ సిఐ ఆంజనేయులు తెలిపారు హిందూపురం రూరల్ కోటిపి పంచాయతీ ఇస్లాపురం గ్రామానికి చెందిన సయ్యద్ సమీర్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అంకిత్ లు చెడు వ్యసనాలకు బానిసై డబ్బు కోసం చోరీలకు పాల్పడుతుండేవారు ఈ క్రమంలో ఇటీవల హిందూపురం పారిశ్రామికవాడలోని గొల్లాపురంలో గల కిరాణా షాపులో చోరీకి పాల్పడ్డారు బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న అప్గ్రేడ్ పోలీసులు కేసును చేదించారు చోరీచేసిన 41 బస్తాలబియ్యం, జీడిపప్పు, విక్రయించేందుకు వెళుతుండగా పోలీసులకు సమాచారం అందింది దీంతో అప్గ్రేడ్ పోలీసులు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి బియ్యం బస్తాలు, జీడిపప్పు, ఎలక్ట్రికల్ క్లాసులు, ఒకవాహనం స్వాధీనం చేసుకున్నారు నిందితులను రిమాండ్ కు తరలించినట్లు సీఐ ఆంజనేయులు తెలిపారు.

## వేమన జయంతి విజయవంతం చేయండి

హిందూపురం టౌన్ జనవరి 17 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న రెడ్డి జేఏసీ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ రెడ్డి

ఈనెల 19న యోగి వేమన జయంతి వేడుకలను విజయవంతం చేయాలని రెడ్డి జేఏసీ జిల్లా అధ్యక్షుడు సద్లపల్లి వెంకటేష్ రెడ్డి పిలుపునిచ్చారు శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లోని విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 19 న హిందూపురం పట్టణంలోని ఆర్.అండ్.బీ బంగ్లా నుండి వేమన కూడలి వరకు ద్విచక్ర వాహనాల ర్యాలీ అనంతరం వేమన విగ్రహానికి నివాళులర్పించి అక్కడ సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు నియోజకవర్గంలోని రెడ్డి కులస్తులందరూ వేమన జయంతి వేడుకలలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు ఈ సమావేశంలో రెడ్డి జేఏసీ నాయకులు పరమేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మర్రిమాకులపల్లిలో ఎస్సీ ఎస్టీ జేఏసీ గ్రామ స్థాయి కమిటీ ఏర్పాటు



కమిటీ సభ్యులను ఎన్నుకుంటున్న దృశ్యం

కంబదూరు, జనవరి 17, ప్రభాతవార్త

ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకె హరి ఆదేశాల మేరకు కంబదూరు మండల పరిధిలోని మరి మాకులపల్లి గ్రామంలో మండల అధ్యక్షుడు డాబా రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం నూతన గ్రామస్థాయి కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వెల్లడించారు. నూతన కమిటీలో మారుతి. భరత్.రమేష్. టి బాబు.పి తరుణ్.రాజకుమార్. అనిల్.అరవింద.చిన్నమల్లి. కిషోర్, సుధాకర్, డేవిడ్, నవీన్, హరీష్,కళ్యాణ్ కుమార్‌లను కార్యవర్గ సభ్యులుగా జేఏసీ కమిటీలో చేర్చుకోవడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఉపాధ్యక్షులు గోపాల్, గౌరవ అధ్యక్షులు శివన్న, ప్రధాన కార్యదర్శి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## మా ఊరికి వెళ్లేందుకు దారి చూపండి సార్

బ్రహ్మసముద్రం,జనవరి 17 ప్రభాతవార్త



దారి చూపడానికి సర్వే చేస్తున్న రెవెన్యూ అధికారులు

మండల పరిధిలోని రాయలపుదొడ్డి గ్రామం నుండి ముద్దలాపురం గ్రామానికి వెళ్లేందుకు దారి చూపాలని ముద్దలాపురం గ్రామస్తులు ముద్దలాపురం గ్రామ విద్యార్థులు రెవెన్యూ అధికారులను ప్రాధేయ పడుతున్నారు. దీంతో శుక్రవారం రెవెన్యూ అధికారులు రికార్డులను చంకన వేసుకుని, సిబ్బందిని వెంట పెట్టుకొని పొలాల బాట పట్టారు. ముద్దలాపురం రాయలప్పదొడ్డి గ్రామాల మధ్య రైతుల పొలాల్లో ప్లాన్ రహదారిని చూపించేందుకు ప్రయత్నాలు చేస్తున్న రెవెన్యూ అధికారులు రెవెన్యూ అధికారులు సమస్య పరిష్కారం చూపేనా అని రైతులు ఆపోతున్నారు.

## సర్వసభ్య సమావేశంకు తప్పక హాజరు కావాలి

డి.హిరేహాళ్, జనదరి 17 ప్రభాతవార్త:

ఈ నెల 23న జరగనున్న మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ దాస్‌నాయక్ ఒప్రకటనద్వారా తెలిపారు. ఈ సాధారణసర్వసభ్య సమావేశంకు ప్రజాప్రతినిధులు హాజరుకావాలని, ఆయా శాఖలఅధికారులు తప్పకసమావవేశంకు హాజరుకావాలని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు. ఆయాశాఖల అధికారులు గతసమావేశంలో వివరించిన అభివృద్ధి నివేదికలను, తిరిగి మరో మూడు నెలలు చేపట్టాల్సిన అభివృద్ధి నివేదికలపై ప్రాణాళికతో సమావేశంలో హాజరుకావాలని ఆయన తెలిపారు.

## అండర్ పాస్ ప్రాంతాన్ని పరిశీలించనున్న నాయకులు

డి.హిరేహాళ్, జనవరి 17 ప్రభాతవార్త:

జాతీయ రహదారిపై డి.హీరేహాళ్ మండల కేంద్రంలో నిర్మించనున్న ఫ్లై ఓవర్ వాహనాల అండర్‌పాస్‌ను పరిశీలనకు రానున్న ఎంపి, ఎమ్మెల్యే, ఎన్‌హెచ్ఏ పిడిలు రానున్నట్లు ఆర్యవైశ్య రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ నాగళ్ళి రాజు తెలిపారు. శుక్రవారం డి.హీరేహాళ్ మండల కేంద్రంలోని శివలింగ తాత ఆలయంలో ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ శనివారం అడ్డుకొని ఆపివేసిన వాహనాల అండర్‌పాస్ ప్రాంతాన్ని బళ్లారి ఎంపి తుఖారం, రాయదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, ఎన్‌హెచ్ఏ పిడిలు రానున్నటుల్ల ఆయన తెలిపారు.

## జన్మదిన వేడుకల్లో గర్బవతులకు బ్రెడ్లు పంపిణీ



జన్మదిన వేడుకల్లో కేక్‌కట్ చేస్తున్న తెదేపా మండల కన్వీనర్ తదితరులు

డి.హీరేహాళ్, జనవరి 17 ప్రభాతవార్త:



ఆసుపత్రిలో గర్భవతులకు పాలు, బ్రెడ్లు పంపిణీ చేస్తున్న నాగళ్ళి దంపతులు

తెదేపా నాయకుడు, ఆర్యవైశ్య రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ నాగళ్లి రాజు జన్మదిన వేడుకల సందర్బంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్బవతులకు పాలు, బ్రెడ్లు,పసుపు, కుంకుమ, గాజులు, రవిక పంపిణీ చేశారు. శుక్రవారం డి.హీరేహాళ్ మండల కేంద్రంలో నాగళ్లి జన్మదిన వేడుకలను కుటుంబ సభ్యులతో కలిసి బంధువులు, తెదేపా నాయకులు, స్నేహితులు, అభిమానులు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో నాగళ్లి ముందుగా ఆయన సతీమణి ఎన్.పుష్పావతి, కుమారుడు సాయిరాం, తెదేపా మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, తెదేపా నాయకుడు శ్రీరాములు, ఇతర తెదేపా నాయకులతో కలిసి ముందుగా ఆసుపత్రిలో వైద్యాధికారి శ్రవణ్ ఆసుపత్రి సిబ్బందితో కలిసి గర్బవతులకు బ్రెడ్డు తదితర వస్తువులను పంపిణీ చేశారు. అనంతరం శివలింగ తాత మఠంలో ఆయన జన్మదిన వేడుకలను తెదేపా శ్రేణులు ఘనంగా జరిపి శుభాకాంక్షలు తెలియజేశారు. జన్మదిన వేడుకల్లో పాల్గొన్న వారందరికి భోజన సౌకర్యం కల్పించారు. ఈ వేడుకల్లో తెదేపా శ్రేణులు బీరగొండ తిప్పేస్వామి, సర్పంచులు రుద్రేష్, కురుబ దొణప్ప, తాయప్ప, నీలప్ప, ఫోటో శ్రీనివాసులు, కనిగిరి వన్నూరుస్వామి, శంకరప్ప, బోయ నాగయ్య, వడ్డే మారేన్న, మైనార్టీ సభ్యుడు ఖాసీం పీరా, గంట వెంకటేశులు, బిబిఆర్, బించె బసప్ప తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలన పై అవగాహన

కంబదూరు ,జనవరి 17, ప్రభాతవార్త



మత్తు పదార్థాల నిర్మూలన పై అవగాహన కల్పిస్తున్న ఎక్సైజ్ పోలీసులు

ప్రజలంతా మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యలను కాపాడుకోవాలని ఎక్సైజ్ సీఐ సునీల్ కుమార్ అన్నారు. కంబదూరు మండలం వంటారెడ్డి పల్లి ఎస్సీ కాలనీలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై ఎక్సైజ్ పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంజాయి ఇతర మత్తు పదార్థాలను ఉపయోగించడం అనారోగ్యాలు తలెత్తి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని ప్రజలకు తెలిపారు. కావున మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఎస్ఐ శ్రీనివాసులు సిబ్బంది పాల్గొన్నారు.

## గడ్డివామి దగ్ధం

గుత్తి, జనవరి 17 ప్రభాతవార్త



గడ్డివామి దగ్ధమవుతున్న దృశ్యం

మండలంలోని ఈశ్వరపల్లి గ్రామంలోని పెద్దన్న అనే రైతుకు చెందిన గడ్డివామి ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతైంది. వరిగడ్డి, వేరుశనగ గడ్డితో ఏర్పాటు చేసిన గడ్డివామి దగ్ధం కావడంతో దాదాపు 50 వేల రూపాయల మేర ఆస్తి నష్టం సంభవించింది. అయితే తనకు ఎవరి మీద ఎలాంటి అనుమానం లేదని బాధితుడు తెలిపాడు.

## దీపిక వ్యాఖ్యలు హాస్యాస్పదం

**- మద్యం బెల్ట్ షాపులు లేవు - టిడిపి నాయకుల వెల్లడి**



మాట్లాడుతున్న టిడిపి పట్టణాధ్యక్షులు రమేష్

హిందూపురం జనవరి 17 ప్రభాతవార్త

హిందూపురంలో మద్యం సిండికేట్ వ్యాపారాలు నడుస్తున్నాయి అన్న వ్యాఖ్యలు హాస్యాస్పదమని తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు డిఇ రమేష్ స్పష్టం చేశారు. శుక్రవారం ఉదయం వైసీపీ ఇంచార్జ్ దీపి క నిర్వహించిన ప్రెస్ మీట్‌కు కౌంటర్‌గా సాయంత్రం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో టిడిపి నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు. బ్రాందీ షాపులు ప్రారంభమై మూడు నెలలు మాత్రమే అయిందని అక్రమాలు చేయకుండా అంతా న్యాయబద్ధంగా వ్యాపారాలు జరుగుతున్నాయని చెప్పారు. వైసిపిహయంలో లిక్కర్ వ్యాపారులతో డబ్బులు తీసుకున్నారని ఆరోపించారు. అదే విధంగా భారీగా ఇసుక అక్రమ రవాణా చేశారని విమర్శించారు. పట్టణంలోని న్యూ వెజిటబుల్ మార్కెట్ లో వైసిపి హయాంలో భారీ అక్రమాలు జరిగాయని దానిపై కూడా త్వరలో ఎమ్మెల్యే బాలయ్య విచారణ చేయిస్తారని అన్నారు. ఎవరు తప్పు చేసినా బాలకృష్ణ సహించారని అన్నారు. గతంలో పీఏలు తప్పు చేసినప్పుడు చర్య తీసుకున్నారన్నారు. టీడీపీ, ఎమ్మెల్యే పై ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. ఎమ్మెల్యే ఇక్కడ లేకున్నా ఇప్పటికే రూ. 30 కో ట్ల విలువైన అభివృద్ధి పనులు గ్రామాల్లో జరిగాయని గుర్తు చేశారు. త్వరలో రోడ్లు, డ్రైనేజీలు, నీటిసరఫరాకోసం రూ. 200 కోట్లు విడుదల కానున్నాయన్నారు. అసత్య ఆరోపణలు మానుకోవాలని సూచించారు. ఎక్కడ బెల్ట్ షాపులు లేవని, ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు మద్యం అమ్మడం లేదని అన్నారు. సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో కురువ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పరిమళ, భాస్కర్, నాగరాజు, అమర్నాథ్, షఫీ, ఇందాద్, చింటూ మొదలవారు పాల్గొన్నారు.

## తారక రామారావు వర్ధంతి వేడుకలకు తరలి రండి..కన్వీనర్ లాలెప్ప

కణేకల్లు, జనవరి 17 ప్రభాతవార్త:



విలేఖర్లతో మాట్లాడుతున్న మండల కన్వీనర్ లాలెప్ప

స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి నేడు రాయదుర్గం పట్టణం నందు ఘనంగా నిర్వహిస్తున్నామని ఈ వర్ధంతి వేడుకలకు మండల వ్యాప్తంగా ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్త లు, సానుభూతిపరులు పెద్ద సంఖ్యలో పాల్గొని వర్ధంతి వేడుకలను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కలేకుర్తి లాలెప్ప పిలుపునిచ్చారు. ఈ సందర్బంగా కన్వీనర్ కలేకుర్తి లాలుప్ప నేడు శనివారం రాయదుర్గం పట్టణంలో రక్తదానం చేస్తున్న నాయకులు, కార్యకర్తలు శ్రేయోబిలాషులు శనివారం మధ్యాహ్నం 11 గంటలలోపు రాయదుర్గం పట్టణంలోని సీతారామాంజినేయ కళ్యాణమండపానికి చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పుటి నుండి ఇప్పటి వరకు తెలుగు ప్రజల్లో గుర్తుండే ఏకైక నాయకుడు రాయకీయం అంటేనే పల్లె ప్రాంతాలకు కూడా తెలియజేసిన ప్రజానాయకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అన్నారు. ఆయన చెప్పిన దారిలోనే మేమంతా నేటికీ నడుస్తున్నామన్నారు. రాయదుర్గం పట్టణంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో స్వచ్చందంగా పార్టీ సానుభూతిపరులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## గర్బవతుల ఆకలి తీర్చడం నా పూర్వ జన్మ పుణ్యం

**- లేపాక్షి ఆలయ చైర్మన్ కరణం రామానందన్**



గర్భవతులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

లేపాక్షి, జనవరి 17 ప్రభాతవార్త

గర్బవతుల ఆకలి తీర్చడం నాపూర్వజన్మ పుణ్యమని లేపాక్షి ఆలయ చైర్మన్ కరణం రామానందన్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన లేపాక్షి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలకు విచ్చేసిన గర్బవతులకు కీ॥శే॥రమామణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాదాపు 52 మంది గర్భవతులకు పౌష్టికాహారం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తల్లి పేరు మీద గర్భవతులకు ఉచితంగా భోజనం అందచేయడం నా అదృష్టమని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం డాక్టర్లు, వైద్య సిబ్బంది, గర్భవతులు, ఆలయ చైర్మన్ రామానందన్ మిత్రబృందం, తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయంగా పనిచేసినప్పుడే..ప్రభుత్వ ఫలాలు ప్రజలకు అందుతాయి

**- సర్వసాధారణంగా..సర్వసభ్య సమావేశం**




సర్వసభ్య సమావేశంలో అధికారులు

గోరంట్ల, జనవరి 17 ప్రభాతవార్త

పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి ప్రమీల మూర్తి అధ్యక్షతన ఎంపిడిఒ నరేంద్రకుమార్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. సర్వసభ్య సమావేశంలో భాగంగా మండలంలోని అన్ని శాఖల అధికారులు గత మూడు నెలలుగా మండలంలో నిర్వహించిన, రాబోయే రోజుల్లో నిర్వహించబోవు అభివృద్ధి ప్రణాళికలపై వివరించారు. అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసినప్పుడే అభివృద్ధి వేగవంతమవుతుందని సంక్షేమ ఫలాలు ప్రజలకు అందుతాయని మండలంలోని ఎంపిటిసిలు, సర్పంచులకు ఎంపిపిప్రమీలమూర్తి, ఎంపిడిఒనరేంద్రకుమార్ తెలిపారు. ఈకార్యక్రమంలో వైస్‌ఎంపిపి నాగభూషణ్‌రెడ్డి, తహశీల్దార్ మారుతి ప్రసాద్, మండలంలోని అన్ని శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు, ఐసిడిఎస్ అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రాల మధ్య సమన్వయం ఉండాల్సిందే కానీ ఎవరి హక్కులను వారు కాపాడుకోవాలి
### - అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కెవి.రమణ

అనంతపురం, జనవరి 17 ప్రభాతవార్త బ్యూరో
రాష్ట్రం విడిపోయిన తర్వాత పుట్టెడు కష్టాల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం కృష్ణ జలాల పున: పంపిణీతో మరిన్ని కష్టాలు తెచ్చి పెట్టడంలో భాగమే నిన్నటి దినం తెలంగాణకు అనుకూలంగా బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యూనల్ సెక్షన్ 3 కింద జారీ చేసిన విధి విధానాలని అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కెవి.రమణ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ.. విభజన చట్టానికి విరుద్ధం, అదే అమలు చేయాలంటే విభజన చట్టాన్ని సవరించాలి, విభజన చట్టాన్ని సవరించే అధికారం పార్లమెంట్‌కు లేదు. ఈ విషయాలను సుప్రీం కోర్టులో తేల్చుకోవాల్సిన కూటమి ప్రభుత్వం పొరుగు రాష్ట్రాంపై ఉన్న ప్రేమతో చేతులు ఎత్తేసిం దన్నారు. సెక్షన్ 3 ప్రకారం మొదట వాదనలు విన్న తర్వాత, విభజన చట్టం సెక్షన్ 89 ప్రకారం వింటామని కెడబ్ల్యూడిటి 2కు ట్రిబ్యూనల్ చెప్పడం జరిగిందన్నారు. అలా కాకుండా రెండింటిని కలిపి విచారణ చేయాలంటూ తెలంగాణ సర్కార్ డిమాండ్ చేసిందన్నారు. అలా కలిపి విచారిస్తే ఆంధ్రప్రదేశ్‌కు తీరని నష్టం జరుగుతుందని ఇదివరకే బచావత్ ట్రిబ్యూనల్ చెప్పిందన్నారు. కృష్ణ నదిలో లభ్యమయ్యేనీటిలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో పూర్తయిన ప్రాజెక్టులు, నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు, ప్రతిపాదనలో ఉన్న ప్రాజెక్టులకు 811 టీఎంసీలు కేటాయించిందన్నారు. రాష్ట్రాల మధ్య సమన్వయం ఉండాల్సిందేకానీ తమ హక్కులను తాకట్టు పెట్టకూడదు. అదే జరిగితే రాయలసీమలో తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు.

## సమగ్ర శిక్ష ఏపిసి బాధ్యతలు స్వీకరణ

అనంతపురం న్యూటౌన్, జనవరి 17 ప్రభాతవార్త



బాధ్యతలు స్వీకరిస్తున్న శైలజా

అనంతపురం జిల్లా సమగ్రశిక్ష ఏపిసిగా శైలజా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ రెగ్యులర్ ఏపిసిగా పని చేస్తున్న డిప్యూటీ కలెక్టర్ వర ప్రసాద్ కొన్ని ఎలల క్రితం పదవీ విరమణ పొందారు. దీంతో ప్రస్తుతం ఏపిసి (ఎఫ్‌ఎసి)గా డిఈఓకు బాధ్యతలు అప్పగిస్తూజిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. సమగ్రశిక్ష ఏపిసిగా డ్వామా పిడి కార్యక్రమం లో ఈజీసీ పర్యవేక్షకులుగా పని చేస్తున్న శైలజను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు. అందులో భాగంగా మొదట డీఈఓ ఎం.ప్రసాద్‌బాబును మర్యాద పూర్వకంగా కలిసి బాధ్యతలు స్వీకరించారు. నూతన ఏపిసికి కార్యాలయం అధికారులు, ఉద్యోగులు శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన ఏపిసిది రెగ్యులర్ పోస్టు ఎంపిడిఓ, గత ఆరేళ్లకు ఎంపిడిఓగా పనిచేస్తూ ఇటీవల డ్వామా పిడి పోస్ట్ కోసం ప్రయత్నాలు చేశారు. అయితే ఆ ప్రయత్నాలు విఫలం కావడంతో ఏపిసి పోస్టును తెచ్చుకున్నారు. అయితే ఒక ఎంపిడిఓ ఏపిసిగా జిల్లాను ఏ విధంగా ముందుకు వెళ్తారన్నది వేచి చూడాల్సిందే.

## అనుభవపూర్వమైన మ్యూజిక్ ఫెస్టివల్

అనంతపురం కల్చరల్, జనవరి 17 ప్రభాతవార్త



మ్యూజిక్ ఫెస్టివల్‌ను నిర్వహిస్తున్న దృశ్యం

ఇంతకు ముందు రెండు ఎడిషన్స్ యొక్క సంచలనాత్మక విజయంతో, సీగ్రమ్ రాయల్ స్టాగ్ అనుభవ పూర్వకమైన మ్యూజిక్ ఫెస్టివల్, రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్‌ను మళ్లీ వాపసు తెచ్చింది. ఈ ఉత్సవం బాలీవుడ్, హిప్-హాప్ మ్యూజిక్ యొక్క విభిన్నమైన శైలులు రెండిటిని సంబరం చేస్తుంది. లివింగ్ ఇట్ లార్జ్ లీ సిద్ధాంతానికి చిహ్నంగా కొత్త బీట్స్, సహజమైన సౌండ్ స్కేప్‌తో, ఈ ఏడాది శ్రేణిలో ప్రముఖ కళాకారులైన అర్మాన్ మాలిక్, అమిత్ త్రివేది, నీతి మోహన్, నిఖిత గాంధీ, రఫ్తార్, ఇక్కా, డిజే యోగి ఉన్నారు.

## రేపు పుస్తకావిష్కరణ

అనంతపురం, జనవరి 17 ప్రభాతవార్త బ్యూరో
స్పందన అనంత కవుల వేదిక, కవి సంగమం హైదరాబాదు వారి సంయుక్త నిర్వహణలో ప్రముఖ విమర్శకులు తూముచర్ల రాజారామ్ రాసిన సాహిత్య విమర్శ వ్యాసాల సంపుటి పూల మీద వాలిన తేనేటిగ పుస్తకావిష్కరణ సభ న్యూటౌన్, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో రేపు అనగా 19.01.25 ఆదివారం నాడు ఉదయం 10:30 గంటలకు జరుగుతుందని స్పందన అనంత కవుల వేదిక ప్రధాన కార్యదర్శి వి.చంద్రశేఖరశాస్త్రి ఒకప్రకటనలో తెలియజేశారు. ప్రముఖ సాహితీవేత్తలు శాంతి నారాయణ, కవి యాకూబ్, ప్రముఖ విమర్శకులు జి.లక్ష్మినరసయ్య, డాక్టర్ అంకె.శ్రీనివాస్ పాల్గొని ప్రసంగించే ఈ సభకు సాహిత్య అభిమానులందరూ హాజరై సభను జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## సచివాలయంను పరిశీలించిన ఎంపిడిఓ



సచివాలయ కార్యదర్శితో వివరాలు తెలుసు కుంటున్న ఎంపిడిఓ యోగనంద రెడ్డి

గార్లదిన్నె, జనవరి 17 ప్రభాతవార్త :
గార్లదిన్నె మండల కేంద్రం లోని మార్తాడు గ్రామ సచివాల యం,చెత్త నుండి సంపద తయారీ కేంద్రం, గోకులం షెడ్, అంగన్వాడీ సెంటర్ లను ఎంపి డిఓ యోగనంద రెడ్డి పరిశీలి ంచారు. శుక్రవారం మార్తాడు గ్రామంలో సచివాలయాలను తనిఖీ చేసి రికార్డులు పరిశీలిం చారు...ఎంపిడిఓతో పాటు ఈఓఆర్డీ దామోదరమ్మ, ఏపిఓ నాంచారమ్మ, సచివాలయం కార్యదర్శి, అంగన్వాడీ టీచర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు...

## పైలెట్ ప్రాజెక్టు కింద మట్ల గొంది
### - తహశీల్దారు బ్రహ్మయ్య

.శింగనమల, జనవరి 17 ప్రభాతవార్త



మాట్లాడుతున్న తహశీల్దారు బ్రహ్మయ్య

మండలంలో రీ సర్వే చేయడానికి పైలెట్ ప్రాజెక్టు కింద మట్ల గొంది గ్రామాన్ని ఎంపిక చేసినట్లు తహశీల్దారు బ్రహ్మయ్య తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో ఆయన రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ పునీత్‌కుమార్, మండల సర్వేయర్ స్టీఫెన్, విఆర్‌ఓలు గ్రామ సర్వేయర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు బ్రహ్మ య్య మాట్లాడుతూ.. శనివారం 10 గంటలకు మట్ల గొంది గ్రామంలో గ్రామ సభ నిర్వహించడం జరుగుతుందని కావున రైతులు ముఖ్యంగా భూమి ఉన్న రైతులు హాజరు కావాలని ఆయన తెలిపారు. సోమవారం 20వ తేది మట్లగొంది గ్రామంలో సర్వే చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## నేడు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి

గార్లదిన్నె జనవరి 17ప్రభాత వార్త :



దివంగత నందమూరి తారక రామారావు (ఫైల్)

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, విశ్వవిఖ్యాత నట సార్వ భౌముడు, తెలుగువారి ఆత్మ గౌరవం ,మాజీ ముఖ్యమంత్రి వర్యులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా శనివారం ఉదయం గార్లదిన్నె మం డల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో ఎన్టీఆర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి, నివాళు లర్పించడం జరుగుతుందన్నారు.. శింగనమల నియోజక వర్గం శాసన సభ్యురాలు బండారు శ్రావణి శ్రీఅలాగే శింగనమల నియోజ కవర్గం ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి ఆదేశాలతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.. ఈ కార్యక్రమానికి ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి హాజరవు తారన్నారు.. కావున తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, అన్ని అనుబంధ విభాగాల నాయ కులు పాల్గొని, కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా టీడీపీ మండల కన్వీనర్ రంగనాయకులు ఓ ప్రకటనలోతెలిపారు.

## శింగనమలలో రక్తదాన శిబిరం
### - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, జనవరి 17 ప్రభాతవార్త



ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

.తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు , విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా శనివారం ఉదయం నియోజకవర్గ కేంద్రంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తెలిపారు. శుక్రవారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేస్తూ ఉదయం 9 గంటలకు బుక్కరాయ సముద్రం మండలం నీలారెడ్డిపల్లి గ్రామంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమా లలు వేసి నివాళులు అర్పించి అక్కడి నుంచి శింగనమల మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తారని అన్నారు. ఈ రక్తదాన శిబిరంలో కార్యకర్తలు, నాయకులు, అభిమానులు అన్ని అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని రక్తదానం చేసి విజయవంతం చేయాలని కోరారు.

## కుష్టు వ్యాధిపై అవగాహన
### - తరిమెల పిహెచ్‌సి డాక్టర్ శంకర్‌నాయక్



ర్యాలీ చేస్తున్న వైద్య సిబ్బంది



కేంద్ర బృందంతో వైద్య సిబ్బంది

శింగనమల, జనవరి 17 ప్రభాతవార్త
మండల కేంద్రంలోని విలేజ్ హెల్త్ క్లీనిక్‌లో కుష్టి వ్యాధిపై అవగాహన సర్వేపై శిక్షణ నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తరిమెల పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ శంక ర్‌నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈనెల 25వ తేది నుంచి ఫిబ్రవరి 2వ తేది వరకు దాదాపు 14 రోజులు ప్రతి గ్రామంలో ప్రతి ఇంటిని ఆశా కార్యకర్త సందర్శించి వ్యాధికి సంబంధించిన మచ్చలు, రాగిరంగు మచ్చలు స్పర్శలేని మచ్చలు ఏవైనా ఉన్నాయా అని సర్వే చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సర్వే పర్యవేక్షణ ఏఎన్‌ఎం పర్యవేక్షణలో జరుగుతుందన్నారు. అనంతరం శింగనమల హెల్త్ క్లీనిక్‌ను నేషనల్ క్వాలిటీ అసురెన్స్ స్టాండర్స్ వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు సెంటర్‌కు సంబంధించిన రికార్డులు, అందుతున్న సేవలు అన్ని పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సవిత, డాక్టర్ అరవింద్, డాక్టర్ శంకర్‌నాయక్, సూపర్‌వైజర్లు నాగమ్మ, అశ్వర్థనారాయణ, హెల్త్ ప్రొవైడజర్ దివ్య భారతి ఆరోగ్య కార్యకర్తలు తిరుపాలమ్మ, శైలజా, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నడి రోడ్డుమీద లీకేజి నీళ్ళను ఆపండి

బుక్కరాయసముద్రం, జనవరి 17 ప్రభాతవార్త



నడిరోడ్డు పైన లీకేజి అవుతున్న నీళ్ళు

నడి రోడ్డుమీద లీకేజి నీళ్ళను ఆపండి లేద ంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ఇది ఎక్కడో కాదు అనంతపురం నుండి తాడిపత్రి వైపు వెల్లే మార్గంలో చెరువుకట్ట దగ్గర సూపర్ కె మార్కెట్ సమీపంలో నడిరోడ్డు మీద చెలిమిలో నీళ్ళ ఊరినట్లు ఊరుతావున్నాయి. నడిరోడ్డులో సత్య సాయి వాటర్ ప్రాజెక్టు పైపు లైన్ పోవడంతో అది గత కొద్ది రోజుల నుండి లీకేజ్ అవుతా ఉంది,ప్రతి రోజు ఈ రహదారి నుండి వేలమంది ప్రయాణం చేస్తునే ఉన్నారు. అ ందులో ప్రజలతోపాటు అదికారులు,ప్రజాప్రతినిధులు కూడ ఈ రహదారి నుండే పోతాఉ న్నారు.లీకేజ్ నీళ్ళను మాత్రం ఎవ్వరు అరికట్టడం లేదు ఇలాగే కొనసాగితే రోడ్డు మీద నీళ్ళ నిలబడి రోడ్డు దెబ్బతినడంతోపాటు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి.ఇప్పటికైయిన అదికారులు ,ప్రజాప్ర తినిధులు చొరవచూపి లీకేజ్ నీళ్ళను అరికట్టి ప్రమాదాలనుండి ప్రజలను కాపాడాలని వాహనదారులు కోరుచున్నారు.

## వినాయకునికి పుష్యమాసపు సంకట హర చతుర్థి వ్రతం

పామిడి, జనవరి 17 ప్రభాతవార్త



.వినాయకునికి ప్రత్యేక అలంకరణ చేస్తున్న అర్చకులు

శ్రీ భోగేశ్వరస్వామి దేవాలయంలో వెలసిన వినాయకునికి శుక్రవారం రాత్రి పుష్యమాసపు సంకట హర చతుర్థి వ్రతంను ఘనంగా ఆచరించారు. స్వామి వారికి పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలు, ఫల, పుష్ప గరిక అభిషేకాలు చేపట్టి అష్టోత్తర పుష్ప అర్చన ఏక వింశతి పత్ర పూజ గరిక పూజ చేశారు. అనంతరం అర్చకులు రాముస్వామి కథ శ్రవణం గావించి మహామంగళహారతి తీర్థప్రసా దాలను అందజేశారు. ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన స్వామి వారిని దర్శించుకున్న భక్తులు పూజలు ప్రత్యేక పూజలు చేపట్టి స్వామి వారి కృపకు పాత్రులయ్యారు.

## నేడు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి
### - మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో పౌరాణిక నాటకాలు ప్రదర్శన

కూడేరు, జనవరి 17 ప్రభాతవార్త
మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరి సూచనల మేరకు ఆయా గ్రామాల టిడిపి నాయకుల సహాయ సహకారాలతో స్థానిక మండల పరిధిలోని ఎంఎం హళ్లి గ్రామంలో పౌరాణిక నాటక కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ఆణిముత్యములు పాన్పుసీను, చింతామణి, రామాంజినేయ యుద్ధం, సుభద్ర రాయభారం, గయోపాఖ్యానం, సత్య హరిచంద్రవారణాసి అను పౌరాణిక నాటకములు ప్రదర్శించబడుతాయని, అలాగే కమ్మూరు గ్రామంలో గ్రామ పెద్దలు తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో భక్త చింతామణి శ్రీశ్రీశ్రీ లక్ష్మినరసింహస్వామి నాట్యమండలి వారిచే శ్రీ సాయి నాట్య కళాసమితి అద్దంకి శ్రీనివాసరావు గ్రూప్ వారిచే భక్త చింతామణి నాటక ప్రదర్శన జరుగుతున్నదని తెలిపారు. ఈ సందర్భంగా ఎంఎం హళ్లి తెలుగుదేశం పార్టీ నాయకులు పూజారి రాజు మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి ఎస్సీ, ఎస్టీ, బిసి బడుగు బలహీన వర్గాలకు ఆదర్శప్రాయుడని, రాజకీయ చరిత్రను తిరగరాసిన అపర మేధావి అని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కళాకారులు అందరూ ఆహ్వానితులేనని కూడేరు మండల డీలర్ల సంఘం అధ్యక్షులు పూజారి రాజు తెలియజేశారు.

## దుకాణాలను తనిఖీ చేసిన తూనికలు, కొలతలశాఖాధికారి శంకర్‌నాయక్
### - 2 కేసులు నమోదు - రూ.13 వేలు అపరాధ రుసుము

యాడికి. జనవరి 17 ప్రభాతవార్త



అపరాధ రుసుము విధిస్తున్న ప్రత్యేక అధికారి శంకర్ నాయక్



ప్రత్యేక అధికారి రాకతో దుకాణాలను మూసివేసిన దృశ్యం

యాడికి మండల కేంద్రంలో తూనికలు, కొలతల శాఖాధికారి శంకర్‌నా యక్ శుక్రవారం దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. నబి కిరాణ షాపులో బియ్యం ప్యాకెట్‌లో 26 కిలోలకు గాను 25 కిలోలు మాత్రమే వుండి ఒక కిలో తక్కువ వుండడంతో దుకాణ యజమానికి 10 వేల రూపా యల అపరాధ రుసుము విధించారు. పద్మనాభయ్యశెట్టి ఐరన్ దుకాణంలో విద్యుత్ వైర్ కొలతల్లో తేడా రావడంతో యజమానికి 3 వేల రూపాయల అపరాధ రుసుము విధించినట్లు ఆయన తెలిపారు. అయితే శుక్రవారం ప్రత్యే క అధికా రి యాడికిలో ప్రత్యక్షం కావడంతో విషయం తెలుసుకున్న ఆయా దుకాణ దారులు తమ దుకాణాలను మూసి వేయడం విశే షం. నియమ నిబంధనలకు అనుగుణంగా దుకాణదారులు నడుచుకుంటే షాపులు బంద్ చేయాల్సిన అవసరం ఏముంటుందని వినియోగదారులు చర్చించుకోవడం మరో విశేషం.

## రైతుల సమస్యలు పరిష్కరించాలని సిపిఐ వినతి

పెద్దవడుగూరు. జనవరి 17 ప్రభాతవార్త



వినతిపత్రం అందచేస్తున్న సిపిఐ నాయకులు

రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మండల వ్యవసాయాధికారికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి వెంకటరాముడుయాదవ్ మాటాడుతూ మిస్ మ్యాచ్ పంట నష్టపరిహారం మొత్తాన్ని తక్షణమే రైతుల ఖాతాలో జమ చేయాలన్నారు. 2024 సంవత్సరం ఖరీఫ్‌కు సంబంధించి దాదాపు 15,090 మంది రైతులు దాదాపు 47,575 హెక్టార్లలో పంటలు సాగుచేయడం జరిగిందన్నారు. ఈ క్రాప్ ఆధారంగా వ్యవసాయశాఖ అధికారులు అంచనా కాని పంట పెట్టి ఈ క్రాప్ నోచుకోని రైతులు, కౌలు రైతులు చాలా మంది వున్నారన్నారు. పంటలకు ప్రభుత్వం ప్రకటించే గిట్టుబాటు ధర సరిపోక నష్టపోవడం జరుగుతోందన్నారు. ప్రభుత్వం నుండి పత్తి రైతులకు సరైన ప్రోత్సాహకాలు లేక ప్రైవేటు వ్యక్తుల వద్ద ప్రైవేటు ఫైనాన్స్ వద్ద అధిక వడ్డీలు తీసుకుని పంట సాగు చేసి పంటలు పండక గిట్టుబాటు ధర లేక ఒక కుటుంబభారం పోషణ భారమై ఆత్మహత్య చేసుకుంటు న్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మిస్ మ్యాచ్ పరిహారాన్ని రైతులకు అందించాలని, అన్నదాత సుఖీభవ కింద పెట్టుబడి సాయం తక్షణం 20 వేల రూపాయలు రైతుల ఖాతాలకు జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు నారాయణ, పోలా రంగయ్య, ఓబిరెడ్డి, ఆదినారా యణ, హుస్సేన్‌పీరా, రంగనాయకులు, నారాయణస్వామి, బి.రామాంజి నేయులు, సుధాక ర్‌గౌడ్, వి.శ్రీనివాస్‌రెడ్డి, తలారి అంజి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలి
### - టిఎన్‌టియుసి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సోమశేఖర్‌నాయుడు

తాడిపత్రిటౌన్, జనవరి 17 ప్రభాతవార్త
ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని టిఎన్‌టియుసి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సోమశేఖర్‌నాయుడు కోరారు. శుక్రవారం పట్టణ సమీపంలోని జె.సి నాగలక్ష్మమ్మ (ఆర్డీటి)కాలనీలో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి చొరవతో ఇంటింటా చెత్త సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇటీవల కాలనీలో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి పర్యటించినప్పుడు కాలనీలో కాలువులు, పారిశుద్ధ్యం తదితర వాటి గురించి విచారించారు. ఇంటింటా చెత్త సేకరణ చేపట్టాలని, ఆ ప్రకారం ప్లానింగ్ చేసుకోవాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో కాలనీలో చెత్త సేకరణకు ఆటో ఏర్పాటు చేశారని తెలిపారు. ప్రస్తుతం రెండు రోజులకు ఒకసారి ఇంటింటా చెత్తను తీసుకెళతారని తరువాత అవసరం మేరకు అధికారులతో చర్చించి రోజు మార్చి రోజు చెత్త సేకరణ జరిగేలా చూస్తామన్నారు. ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి కాలనీలో పర్యటించి సమస్యలు తెలుసుకుని వీధిలైట్లను ఏర్పాటు చేయించడం చెత్త సేకరణ జరిగేఅ చేయించడం, తమ కాలనీలో నెలకొన్న సమస్య లను వెంటనే పరిష్కరి ంచినందుకు కాలనీ వాసులు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారన్నారు.



చెత్తను తరలిస్తున్న దృశ్యం

## గొడ్డుమర్రిలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం

యల్లనూరు. జనవరి 17 ప్రభాతవార్త



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మండలంలోని తిమ్మంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంపరిధిలోని గొడ్డు మర్రిలో శుక్రవారం తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి రామకృష్ణ ఆధ్వర్యంలో ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఇంటి పరిసరాలను పరిశుభ్ర ంగా వుంచుకోవడం వల్ల ప్రాణాం తకమైన డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చని ప్రజలకు వివరించారు. మంచి నీటి తొట్టెలు, డ్రమ్ములు, ట్యాంకులను వారంలో శుక్రవారం ఒకసారి పారబోసి శుభ్రం చేసుకోవా లన్నారు. దోమ కాటుకు గురికాకుండా దోమ తెరలు వాడుతూ ఇంటి కిటికీ లకు దోమలు ఇంటిలోకి ప్రవేశించకుండా మెస్‌ను అమర్చుకో వాలన్నారు. జ్వరం వచ్చిన వెంటనే సమీపంలోని ఆరోగ్య కేంద్రా నికి వెళ్లి చూపించు కోవాలని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్‌లు ఎస్.రాము, ఎస్.విజయలక్ష్మి, ఎఎన్‌ఎం వెంకటలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పి సౌజన్య, ఆశాకార్యకర్త భార్గవి, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ రిసెప్షన్‌కు హాజరైన ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, జనవరి 17 ప్రభాతవార్త



రిసెప్షన్ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రి పట్టణంలోని షాదీఖానాలో శుక్రవారం జరిగి న వివాహ రిసెప్షన్ వేడుకకు ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యా రు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరు లను ఆశీర్వదించి వారికి శుభాకాం క్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం ఏపిఒగా నరేంద్ర

పుట్లూరు, జనవరి 17 ప్రభాతవార్త
మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పుట్లూరు మండల ఏపిఒగా కె.నరేంద్ర శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ ఏపిఒగా విధులు నిర్వహిస్తున్న చెన్నకేశవులు ఏపిడిగా పదోన్నతిపై అనంతపురం రూరల్‌కు వెళ్లడం జరిగింది. ఆయన స్థానంలో తాడిపత్రి ఏపిడి అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న నరేంద్ర పుట్లూరు మండల ఏపిఒగా బాధ్యతలు స్వీకరించారు.

## నేటి నుండి శ్రీపెద్దమ్మతల్లి జాతర ఉత్సవాలు ప్రారంభం



యల్లనూరు పెద్దమ్మతల్లి మూల విరాట్టు



ఎద్దమ్మతల్లి ఆలయం

యల్లనూరు. జనవరి 17 ప్రభాతవార్త
యల్లనూరు మండల కేంద్రంలో వెలసిన శ్రీపెద్దమ్మతల్లి జాతర ఉత్సవాలు శనివారం నుండి ఘనంగా ప్రారంభం కానున్నాయి. ఇందులో భాగంగా శనివారం ఉదయం శ్రీపెద్దమ్మతల్లి గ్రామోత్సవం, రాత్రి శ్రీచౌడమ్మ దేవకు జ్యోతుల కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని గ్రామ పెద్దలు తెలియచేశారు. హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఇదే రోజు రాత్రి పెద్దమ్మగుడి వద్ద పెద్దమ్మతల్లి కథ చెప్పడం జరుగుతుందన్నారు. 19వతేదీ ఆదివారం శ్రీపెద్దమ్మతల్లి జాతర (దేవర) నిర్వహించడం జరుగుతుందన్నారు. పెద్దఎత్తున భక్తులు జాతరలో పాల్గొని అమ్మవారిని దర్శించుకోవాలని గ్రామపెద్దలు తెలియచేశారు.

## సైనిక్ సంక్షేమ శాఖ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం, జనవరి 17 ప్రభాతవార్త బ్యూరో





క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ తదితరులు

సైనిక సంక్షేమ శాఖ 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ రెవెన్యూ భవన్‌లో జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమార్ ఆవిష్కరించారు. రాష్ట్ర సైనిక సంక్షేమ శాఖ రూపొందించిన నూతన క్యాలె ండర్ జనవరి మాసపు పేజీలో ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి మన దేశ సరిహద్దులో సైనిక విధులను నిర్వహిస్తూ మాతృ భూమి రక్షణ కోసం ప్రాణాలను త్యాగం చేసిన సైనికుల ఫోటోలను వారి పేర్లు వివరాలతో ముద్రించిన అంశాన్ని జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి.తిమ్మప్ప జిల్లా కలెక్టర్ డా.వినోద్‌కుమార్‌కు వివరించి క్యాలెండర్‌ను అందించగా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్ శర్మ, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, జిల్లా రెవెన్యూ అధికారి మాలోల, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## శ్రీవెంకటసాయి ఐటిఐ కళాశాల విద్యార్థికి గోల్డ్‌మెడల్
### - హర్షం వ్యక్తం చేసిన కళాశాల ప్రిన్సిపాల్ నారాయణస్వామి

తాడిపత్రిటౌన్, జనవరి 17 ప్రభాతవార్త



గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం

తాడిపత్రి పట్టణంలోని శ్రీవెంకటసాయి ఐటిఐ కళా శాలలో మొదటి సంవ త్సరం చదువుతున్న మనోజ్ కుమార్ ఆచారి అనే విద్యార్థి నేపాల్‌లో జరిగిన ఇంటర్ నేషనల్ జంప్ రోప్ ఇండో నేపాల్ ఛాంపియన్‌షిప్‌లో గోల్డ్‌మెడల్ సాధించారు. గోల్డ్‌మెడల్ సాధించడం పట్ల ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ నారాయణస్వామి విద్యార్థిని అభినందిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థికి గోల్డ్‌మెడల్ రావడం చాలా ఆనందంగా వుందన్నారు. భవిష్యత్తులో విద్యార్థికి కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలియచేశారు.

## వైకాపా కార్యాలయంలో కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి జన్మదిన వేడుకలు

తాడిపత్రిటౌన్, జనవరి 17 ప్రభాతవార్త



కేక్ కట్ చేస్తున్న కేతిరెడ్డి రమాదేవి

మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చిన్నకుమారుడు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవా రం తాడిపత్రి పట్టణంలోని వైకాపా కార్యాలయంలో ఘనంగా నిర్వ హించారు. కేతిరెడ్డి పెద్దారెడ్డి సతీమణి కేతిరెడ్డి రమాదేవి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కేతిరెడ్డి సాయిప్రతా ప్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమ ంలో మాజీ మార్కెట్‌యార్డుచైర్మన్ ఆర్‌సి ఓబుల్‌రెడ్డి, ఈశ్వరయ్య, శ్రీనివాసులు, నాగ రాజు, విజయ్, హరినాథ్, నవీన్‌రెడ్డి, గడ్డం పరమేష్, గంగాదేవిపల్లి రాజు, శ్యాంసుందర్‌రెడ్డి, పేరం ఆదినారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి హుండీ లెక్కింపు

కదిరి, జనవరి 17 ప్రభాతవార్త



హుండీ లెక్కిస్తున్న భక్తులు

ప్రముఖ ప్రసిద్ది గాంచిన శ్రీమత్‌ఖాద్రి లక్ష్మినరసింహస్వామి ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించినట్లు ఆలయ ఈఓ వెండిదండి శ్రీనివాసరెడ్డి తెలిపారు. 58 రోజులకుగాను రూ.82,14097 నగదు, 8 గ్రాముల బంగారం, 406 గ్రాముల వెండి, విదేశీ కరెన్సీ యుఎస్ డాలర్స్ 60, కెనడా డాలర్స్ 10లు వచ్చాయన్నారు. లెక్కింపు కార్యక్రమంలో దేవాదాయ శాఖ తనిఖీ ధికారి ఎంఎస్.ప్రసాద్, ఏపిజిబి బ్యాంకు అధికారిచలపతి ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

04ATP17FF_04ATP17FF.qxd 17-01-2025 PM 11:02 Page 1



## 68 ఏళ్ల తర్వాత దుర్గమ్మ అమ్మవారి జాతరకు సన్నాహకాలు

### - మూడు గ్రామాల పెద్దలతో ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ సమావేశం
### - నసనకోట దుర్గమ్మ దేవాలయం వద్ద పరిటాల సునీతతో కలసి గ్రామ పెద్దలతో చర్చించిన పరిటాల సునీత




మూడు గ్రామాల పెద్దలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్‌లు

రామగిరి, జనవరి 17 ప్రభాతవార్త

68 ఏళ్ల తర్వాత దుర్గమ్మ అమ్మవారి జాతర నిర్వహజం చేందుకు సన్నాహకాలు జరుగుతున్నాయి. రామగిరి మండలం నసనకోట–గంగంపల్లి గ్రామాల మధ్య కొలువై ఉన్న దుర్గమ్మకు 68 ఏళ్ల క్రితం జాతర జరిగింది. నసనకోట, గంగంపల్లి, వెంకటాపురం గ్రామస్తులు ఐక్యంగా ఈ జాతర జరుపుకునే వారు. అయితే పలు కారణాలతో జాతర నిర్వహించలేదు. ఈ ఏడాది జాతర నిర్వ హించాలని మూడు గ్రామాల ప్రజలు ఆసక్తి చూపు తున్నారు. ఇదే విష యాన్ని రాప్తాడు ఎమ్మెల్యేపరిటాల సునీత దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆమె శుక్రవారం అమ్మవారి ఆలయం ప్రాంగణంలో మూడు గ్రామాల పెద్దలతో సమావేశం అయ్యారు.

ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. జాతర ఈసారి నిర్వహిం చాల్సిందేనని మూడు గ్రామాల పెద్దలు నిర్ణయించారు. అయితే ఇది ఎలా నిర్వహించాలి, అమ్మవారి ఆలయం వద్ద ఇది సాధ్యం అవుతుందా వంటి అంశాల గురించిచర్చించారు. మూడు గ్రామాల ప్రజలు పలు అభిప్రా యాల ను ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చారు. అందరి అభిప్రా యాలు విన్న తర్వాత జాతర కచ్చితంగా నిర్వహిద్దా మని ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ తెలిపారు. అయితే ఎప్పుడు ఎలా అన్నది మరో సారి సమావేశమై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని ఈ సందర్భంగా వారు వెల్లడించారు.

## నగర సమస్యలపై వేగంగా స్పందించాలి - నగర మేయర్ మహమ్మద్‌వసీం



పనులను పరిశీలిస్తున్న నగర మేయర్ మహమ్మద్‌వసీం



వైసిపి నాయకున్ని పరామర్శిస్తున్న నగర మేయర్

అనంతపురం కలెక్టరేట్, జనవరి 17 ప్రభాతవార్త

నగరంలోని సమస్యలపై అధికారులు వేగంగా స్పందించాలని నగర మేయర్ మహమ్మద్‌వసీం ఆదేశించారు. శుక్రవారం 50వ డివిజన్ పరిధిలో మేయర్ స్థానిక కార్పొరేట్ గురుశేఖర్‌బాబుతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్య సమస్యలు, రోడ్లపై గుంతలు వుండడం, కాలువులు లేకపోవడం వంటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కార్పొరేటర్ శేఖర్‌బాబు మేయర్ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన మేయర్ వెంటనే ఆయా ప్రాం తాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, డ్రైనేజీలు ఏర్పాటుతో పాటు రోడ్లపై గుంతలు పూడ్చేందుకు అంచనాలు తయారు చేసి టెండర్లు పిలవాలని ఆదేశించారు. మేయర్ వెంట కార్పొరేటర్ కమల్‌భూషణ్, ఈ.రాధాకృష్ణ, డిఇ నరసింహులు, ఏఇ రాజశేఖర్‌రెడ్డి, ఎంహెచ్‌ఒ విష్ణుమూర్తి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

**వైసిపి నాయకులను పరామర్శించిన మేయర్ :** అనారోగ్యంతో బాధపడుతున్న కార్పొరేటర్ మునిశేఖర్ తం డ్రిని, వైసిపి నాయకులు రఫీ ఇళ్లకు వెళ్లి వారిని పరామర్శించారు. వారి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా వుండాలని భరోసా కల్పించారు. మేయర్ వెంట కార్పొరేటర్ కమల్‌భూషణ్, వైసిపి నాయకులు కాకర్ల శీనా వున్నారు.

## అర్జీల పరిష్కారంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు - జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

పుట్టపర్తి (కలెక్టరేట్), జనవరి 17, ప్రభాతవార్త

పిజిఆర్ఎస్ కార్యక్రమంద్వారా ప్రజలనుండి వచ్చిన అర్జీల పరిష్కారంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ హెచ్చరించారు. శుక్రవారం కలెక్టరేట్ పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో రీ సర్వే, రెవిన్యూ సదస్సులలో అందిన వినతులపై సర్వేయర్ల తో మండలాల వారీగా సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డి ఆర్ వో విజయ సారధి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రీ సర్వే వినతుల పరిష్కారానికి అధికారులు మండల వారీగా లక్ష్యాలను ఇచ్చి వేగంగా పరిష్కారం జరిగేలా చూడాలని ఆదేశించారు. సర్వేర్లు సక్రంగా పనిచేయాలని తెలిపారు. ఆర్డీవోలుప్రతిరోజు సమీక్షించాలన్నారు. లక్ష్యాలకు అనుగుణంగా పని చేయని వారి ఇంక్రిమెంట్లను నిలుపుదల చేయాలనీ సూచించారు. సర్వే శాఖ ఏ.డి కూడా ప్రతి రోజు పర్యవేక్షించాలని , సర్వేయర్ల పని తీరు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రెవిన్యూ సదస్సుల్లో వచ్చిన వినతులలో డూప్లికేషన్ తీసేసి మిగిలిన వాటిని పిజిఆర్ఎస్ లో అప్లోడ్ చేయాలనీ ఆదేశించారు. శనివారం సాయంత్రం లోపల మొత్తం అప్లోడ్ చేయాలనీ తెలి పారు. ఇపటికే పరిష్కా రం చేసి న విన తులను డిప్యూటీ కలెక్టర్లు ఆడిట్ చేయాలనీ, ఒక్క వినతికి తప్పుడు సమాధానం ఇచ్చినా సంబంధిత అధి.కారి పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేసారు. రెవిన్యూ వినతు లను సబ్జెక్టు వారీగా వర్గీకరించి ఆర్.డి.ఓ లు పంపాలని, డి.ఆర్.ఓ వాటి పరిష్కారానికి ఒక కార్యా చరణ ప్రణాళికను రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో ఆర్డీవోలు పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, పెనుగొండ ఆర్డిఓ ఆనంద్, కదిరి ఆర్డీవో శర్మ, ధర్మవరం ఆర్డీవో మహేష్ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు పరిశ్రమకు ఊపిరి పోసిన కేంద్రానికి కృతజ్ఞతలు - ఎంఎస్.రాజు



మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు

మడకశిర జనవరి 17 ప్రభాతవార్త; తెలుగు ప్రజలు అనేక పోరాటాలు, ఆత్మార్పణలు చేసి సాధించుకొన్న విశాఖ ఉక్కు పరిశ్రమకు ఊపిరిపోసే విధంగా కేంద్ర ప్రభుత్వం రూపాయలు 11,400 కోట్లు ఆర్థికసాయం ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నానని మడకశిర శాసనసభ్యులు తిరుమల తిరుపతి పాలకమండలి సభ్యులు ఎంఎస్.రాజు అన్నారని అతని అంతర ంగిక సలహాదారుడు తెలిపాడు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ, కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామి వార్లకు ప్రత్యేక ధన్యవా దాలు కృతజ్ఞతలు తెలిపారు. గత ఐదేళ్ల విశాఖ ఉక్కును గాలికొదిలేసిన జగన్‌రెడ్డి అండ్ కో వైఫల్యాన్ని ఇప్పటికైనా విశాఖ ఉత్తరాంధ్ర ప్రజలు గ్రహిం చాలి. ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి నారాచంద్ర బాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం విశాఖ ఉక్కును కాపాండేందుకు తీసుకొన్న చర్యలు నేడు కేంద్రం చేసిన ప్రకటనతో స్పష్టమైందని అన్నారు. విశాఖ ఉక్కును కాపాడిన ఘనత ఆం ధ్రప్రదే శ్‌లోని కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. కేంద్రం సహకారంతో ఆంధ్రప్రదేశ్‌లో డబుల్ ఇంజన్ సర్కారులా కూటమి ప్రభు త్వం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని చెప్పడానికి తాను సంతోషిస్తున్నానని తెలియజేశారు.

## తల్లిదండ్రులు పిల్లల పట్ల బాధ్యతగా వ్యవహరించాలి

### తప్పిపోయిన పిల్లలను గంటల వ్యవదిలో తల్లిదండ్రులకు అప్పగింత - విలేఖరుల సమావేశంలో వివరాలను వెల్లడించిన అనంతపురం రూరల్ ఎస్‌డిపిఓ వెంకటేష్ - పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేసిన పిల్లల తల్లిదండ్రులు



మాట్లాడుతున్న అనంతపురం రూరల్ ఎస్‌డిపిఓ వెంకటేష్



పిల్లలను తల్లిదండ్రులకు అప్పగిస్తున్న ఎస్‌డిపిఓ వెంకటేష్

పామిడి, జనవరి 17 ప్రభాతవార్త

పిల్లల పట్ల వారి తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనావుందని అనంతపురం రూరల్ ఎస్‌డిపిఓ వెంకటేష్ పేర్కొన్నారు. అనంతపురం వెళ్తూ తప్పిపోయిన పెద్దవడుగూరు ఎస్సీ కాలనీకి చెందిన నలుగురు చిన్నారులను గంటల వ్యవదిలో గుర్తించి తల్లిదండ్రులకు అప్పగిం చటం జరిగిందని శుక్రవారం సాయంత్రం పామిడి పోలీస్‌స్టేషన్ నందు ఏర్పాటు చేసిన విలేఖ రుల సమావేశంలో అనంతపురం రూరల్ ఎస్‌డిపిఓ వెంకటేష్ తెలియజేశారు. పెద్దవడుగూరు ఎస్సీ కాలనీకి చెందిన అంగన్‌వాడి టీచర్ విజయశ్రీ తన పిల్లలు మహమ్మద్ తబ్రెజ్, మమ్మీ, శాన్వి అదే ఎస్సీ కాలనీకి చెందిన పిల్లలు బాలాజీ, సూరిబాబులను తీసుకుని జిల్లా కేంద్రం లోని నేషనల్ పార్క్‌కు వెళ్ళాలని కల్లూరు క్రాస్‌కు చేరుకుని అక్కడ అనంత పురం వైపు వెళ్తున్న గుర్తుతెలియని కారులో నలుగురు పిల్లల(మహమ్మద్ తబ్రెజ్, మమ్మీ, బాలాజీ, సూరిబాబు)ను ఎక్కించి అనంతపురంలో వదలాలని చెప్పిన అమె తన కుమార్తె శాన్వి, శివరాంతో కలిసి స్కూటిలో వెళ్లిందన్నారు. దీంతో అనంతపురంకు చేరుకున్న ఆమె అక్కడ పిల్లలు కనిపించకపోవటంతో గార్లది న్నె పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని నలుగురు పిల్లలు తప్పిపోయినట్లు ఫిర్యా ధు చేయగా స్పందించిన ఎస్ఐ గౌస్ మహమ్మద్ బాషా విషయాన్ని ఉన్నతాధి.కారులకు తెలియజేసి విచారణను ప్రారంభించారని తెలిపారు. జిల్లా ఎస్పీ జగదీష్ ఉత్తర్వుల మేరకు అనంతపురం రూరల్ ఎస్‌డిపిఓ వెంకటేష్ పర్యవే క్షణలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విహెచ్ఎఫ్ సెట్‌లో సిబ్బందిని అలర్ట్ చేస్తూనే వాహనాల తనిఖీలను చేపట్టామని ఈక్రమంలో పామిడి జాతీయరహదారి స్పీడ్ బ్రేకర్స్ వద్ద వాహనాల తనిఖీ చేస్తున్న సిఐ యుగంధర్ ఆటోలో ప్రయాణ స్తున్న ప్లిలను గుర్తించి స్టేషన్‌కు తీసుకొచ్చిన అనంతరం వారి తల్లిదండ్రులకు అప్పగించటం జరిగిందని వివరించారు. ప్రత్యేక బృందాలుగా ఏర్పడి తప్పిపోయిన నలుగురు పిల్లలను గంటల వ్యవదిలో గుర్తించి వారి తల్లిదండ్రులకు అప్పగించిన పామిడి, శింగనమల, అనంతపురం రూరల్, సైబర్‌క్రైం, ఎస్బీ సిఐలు యుగంధర్, కౌలుట్లయ్య, శేఖర్, జాకీర్, క్రాంతికుమార్, పామిడి, గార్లదిన్నె, ఇటుకలపల్లి, అనంతపురం రూరల్ ఎస్ఐలు రవిప్రసాద్, గౌస్ మహమ్మద్ బాషా, విజయ్‌కుమార్, రాంబాబు, హెడ్‌కానిస్టేబుళ్ళు రామాంజనేయులు, నరశి ంహులు, ఎస్బీ కానిస్టేబుల్ నాగార్జున, కానిస్టేబుళ్ళు కృష్ణ, నరేష్‌లను జిల్లా ఎస్పీ జగదీష్ అభినందించటం జరిగిందని అనంతపురం రూరల్ ఎస్‌డిపిఓ వెంకటేష్ వెల్లడించారు. ఇదిలావుండగా తప్పిపోయిన తమ పిల్లల ను సురక్షితంగా అప్పగించిన పోలీసులకు పిల్లల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రతి మండల కేంద్రంలో ఆర్గానిక్స్ కేంద్రాలను ఏర్పాటు చేయండి

### - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి బిజెపి నాయకుల వినతి



ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి వినతిపత్రం అందచేస్తున్న బిజెపి నాయకులు

పుట్లూరు. జనవరి 17 ప్రభాతవార్త

శింగనమల నియోజకవర్గంలోని ప్రతి మండల కేంద్రంలో ఆర్గానిక్స్ కేంద్రాలను ఏర్పాటు చేసి సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని భారతీయ జనతాపార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసులరెడ్డి ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి శుక్రవారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతుకు 50 శాతం సబ్సిడీ ఇచ్చి పాడిని ప్రోత్సహించాలని, ఎరువులు, పేడ వాడటం వల్ల భూమి సారవంతంగా మారి ఖనిజ లవణాలు పెరిగి పంటలు ఆరోగ్యంగా వుంటా యన్నారు. పాడిని ప్రోత్సహించడం వల్ల ప్యాకెట్ పాలు నిరోధిం చవచ్చు న్నారు. ప్యాకెట్ పాలు తాగడం వల్ల వాటిలో కెమికల్ వుంటుందని దాని వల్ల మనిషి ఆరో గ్యం దెబ్బతిని జీవి త కాలం తగ్గు తుంద న్నారు. కావునా సేంద్రీ య వ్యవసాయాన్ని ప్రో త్సహించాలని ఆయన ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్ర మంలో గార్లదిన్నె మండల ఉపాధ్యక్షులు బోయ వెంకటేష్, పుట్లూరు మండల మాజీ ఉపాధ్యక్షులు రామిరెడ్డి, నరసింహారెడ్డి, నార్పల మాజీ ఎస్‌సి మోర్చా మండలాధ్యక్షుడు జంగం అయ్యప్ప, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం ఇద్దరు వ్యక్తులు దుర్మరణం




కళ్యాణదుర్గం రూరల్ జనవరి 17 ప్రభాతవార్త మున్సిపాలిటీ పరిధిలోని గుబనపల్లి వద్ద శుక్రవారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది ఈ ప్రమాదంలో సెట్టూరు మండలం లక్ష్మమపల్లి చెందిన ఇద్దరు వ్యక్తులు దుర్మరణం చెందారు పోలీసులు తెలిపిన వివరాల మేరకు లక్ష్మమపల్లి నుండి మొలకమూర్ లో జరుగుతున్న ఇస్తామాకు ఇద్దరూ స్నేహితులు ఫారుక్ 22 నాసిర్ 16 ద్విచక్ర వాహనంలో వెళ్తున్నారు అదే క్రమంలో ఎదురుగా హంపి నుండి కళ్యాణదుర్గం పట్టణానికి వస్తున్న ద్విచక్ర వాహనదారులు ఒకరికొకరు ఢీకొనడంతో వెనుక నుండి స్పీడుగా వస్తున్న లారీ ద్విచక్ర వాహనదారులపై వెళ్లడంతో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మాతృమరణాలు నివారించే విధంగా చర్యలు తీసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



హాజరైన అధికారులు

అనంతపురం కలెక్టరేట్, జనవరి 17 ప్రభాతవార్త

జిల్లాలో మాతృమరణాలు నివారించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. డెలివరీ సమయంలో కాంప్లికేటెడ్ రిఫరల్ కేసుల వల్ల మరణాలు సంభవించే అవకాశం వున్నందున సమ యాన్ని వృధా చేయకుండా ముందస్తు వైద్య సదుపాయాలను ఏర్పాటు చేసు కునే విధంగా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశిం చారు. అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ మీటింగ్‌హాల్‌లో శుక్రవారం జిల్లా స్థాయి మాతా శిశు మరణాల సమీక్షా సమావే శాన్ని జిల్లా వైద్య, సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ ఈ సంవత్సరంలో జరిగిన 4 మాతృమరణాల కేసులకు సంబంధించి రాయ దుర్గంకు చెందిన దేవిరెడ్డి శ్రీగౌరీ కేసులో నిపుణులైన వైద్య సిబ్బంది కూడిన కమిటీ ద్వారా విచారణ చేపటా లన్నారు. అలాగే మాతృ మరణాల కమిటీలో ప్రభుత్వ మెడికల్ కళాశాల అనంతపురం ఎస్‌పిఎం డిపార్ట్‌మెంట్ నుండి ఒక ప్రొఫె సర్‌ను ఒక పీజీని వుండేలా చూడాలని, జిల్లాలోని పనిచే యుచున్న వైద్య సిబ్బంది అందరూ ఐజిఒటిలో నమోదు చేసుకుని ఆన్‌లైన్ ట్రైనింగ్ ప్రోగ్రా మ్‌ను పూర్తి చేసి సర్టిఫికెట్ పొందాలన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవ లు ఇవ్వాలని, జిల్లాలో మాత శిశు మరణాలు అరికట్టేందుకు అందరూ కృషి చేయాలన్నారు. ప్రతి హై రిస్క్ పేషెంట్ మహిళను వారి యొక్క ఎస్టిమేటెడ్ టేడ్ ఆఫ్ డెలివరీ వైద్య సిబ్బంది, ఆశా వర్కర్, ఎఎన్ఎం సూపర్‌వైజర్ వారి డెలివరీ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి డెలివరీ అయిన తరువాత వారిని ఇంటికి పంపే వరకు వారి వద్దనే వుండి వారికి వైద్య సేవలు ఇవ్వాలన్నారు. జిల్లాలో మాతృ మరణాలు, శిశు మరణాలు అరికట్టే ందుకు వైద్య సిబ్బంది కలిసికట్టుగా పనిచేయాలని కలెక్టర్ తెలియ చేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబి.దేవి, డిసిహెచ్ఎన్ పాల్ రవికుమార్, ఐసిడిఎస్ పిడి వనజ అక్కమ్మ, ప్రభుత్వాసుపత్రి గైనిక్ విభాగ అధికారి డాక్టర్ శంషాద్‌బేగం, డిసిహెచ్ఎస్ ఇన్‌చార్జ్ డాక్టర్ డేవిడ్, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ నవీన్‌కుమార్, బ్లడ్ బ్యాంక్ నోడల్ అధికారి డాక్టర్ శ్రీనివాసులు, డిఐఒ డాక్టర్ యుగంధర్, వైద్య సిబ్బంది డిఎస్ రాజు, సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కేంద్ర మంత్రి, ఎమ్మెల్యే సుజనా చౌదరిని కలిసిన ఎమ్మెల్యే దగ్గుపాటి



మాజీ కేంద్ర మంత్రి, ఎమ్మెల్యే సుజనా చౌదరికి పుష్పగుచ్ఛాలు అందజేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం అర్బన్, జనవరి 17 ప్రభాతవార్త

మాజీ కేంద్ర మంత్రి విజయవాడ వెస్ట్ ఎమ్మెల్యే సుజనా చౌదరిని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కలిశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సుజనా చౌదరి కార్యాలయానికి వెళ్లిన ఎమ్మెల్యే దగ్గుపాటి ఆయనతో మర్యాద పూర్వకంగా భేటి అయ్యారు. ఎమ్మెల్యే దగ్గుపాటితో సుజనా పలు అంశాలపై చర్చించారు. మొదటి సారి ఎమ్మెల్యే అయ్యారు కదా.. జిల్లా కేంద్రంలో అభివృద్ధి ఎలా ఉంది. నేతల సహకారం ఇతరాత్ర అంశాల గురించి ఆరా తీశారు. అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని, ఇంకా కీలకమైన హామీలకు నిధులు రావాల్సి ఉందని ఎమ్మెల్యే దగ్గుపాటి వివరించారు. మరోవైపు జిల్లా రాజకీయాల గురించి సుజనా ఆరా తీశారు. కూటమి పార్టీలు ఐక్యంగా ముందుకెళ్లాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుజనా చౌదరి స్పష్టంగా చేశారు. కేంద్ర సాయంతో రాష్ట్రంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని సుజనా చౌదరి అన్నారు.

## లబ్దిదారులకు రుణ మంజూరు పత్రాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జె.సి



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, జనవరి 17 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని టౌన్‌బ్యాంకులో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి మాట్లాడుతూ పట్టణంలో ఉన్న ప్రజలకు ఒక్కొక్కరికి 5 లక్షల రూపాయల రుణాలు మంజూరు చేయాలని ఆర్‌బిఐ వారు టౌన్‌బ్యాంకు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి లబ్దిదారులకు రుణ మంజూరు పత్రాలను అందచేశారు. రుణాలు తీసుకున్న వారు బ్యాంకుకు సకాలంలో చెల్లించాలని ఎమ్మెల్యే లబ్దిదారులను కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శివలక్ష్మి, పర్సన్ ఇన్‌చార్జ్ రోషన్ జమీర్, బ్యాంకు మాజీ డైరెక్టర్లు రంగనాథప్రసాద్, మల్లేష్, బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ హామీల అమలుకు పోరాడుదాం



అనంతను సన్మానిస్తున్న ఆలమూరు శ్రీనివాస్‌రెడ్డి

అనంతపురం సిటీ, జనవరి 17 ప్రభాతవార్త

ఎన్నికల సమయంలో కూటమి నేతలు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు పార్టీ శ్రేణులతో కలిసి పోరాడాలని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. వైఎస్‌ఆర్‌సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి నియమితులైన ఆలమూరు శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిని కలిసి గజమాలతో సన్మానించారు. తనపై నమ్మకం ఉంచిజిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ..ఏడు నెలల పాలనలో అన్ని వర్గాల ప్రజలు వంచనకు గురవుతున్నారన్నారు. పిఛన్లు మినహా ఏ ఒక్క పథకాన్ని కూటమి ప్రభుత్వం అందించలేకపోతోందని ప్రజలకు అండగా హామీల అమలుకు పోరాడాలని సూచించారు. ఈ సంద్భంగా తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని సైతం ఆలమూరు శ్రీనివాసరెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో అనుబంధ సంఘాల అధ్యక్షులు సైఫుల్లా బేగ్, నరసింహులు, సాకే చంద్ర, ఓబిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు గౌస్‌బేగ్, మారుతినాయుడు, మిద్దె భాస్కర్‌రెడ్డి, హుస్సేన్, దిలీప్‌రెడ్డి, దేవాంగం రామయ్య, జీలాన్, అనిల్‌కుమార్‌గౌడ్, అంజి, శ్రీనివాసులు, చెంద్రాయుడు, కార్పొరేటర్లు సంపంగి రామాంజినేయులు, చంద్రమోహన్‌రెడ్డి, శ్రీనివాసులు, కమల్‌భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

## జన్యులోపాలను అధిగమిద్దాం



డాక్టర్ మహేష్

అనంతపురం సిటీ, జనవరి 17 ప్రభాతవార్త

-చిన్నారుల జన్మలోపాలను గర్భాదారణ సమయంలోనే అధిగమించి బాల్యాన్ని కాపాడుదామని కిమ్స్ సవేరా కన్సల్టెంట్ పిల్లల వైద్య నిపుణులు మహేష్ సూచించారు. ప్రతియేటా పుట్టుకతో వచ్చే లోపాల అవగాహన కల్పించేందుకై జనవరి నెలలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గర్భాదారణలో సమస్యలు ఏవైనా ఉంటే సరైన పరీక్షలు నిర్వహించి పౌష్టికాహారాన్ని అందించడం లోపాలను అధిగమించేందుకు మందులను వాడటంతో చిన్న పిల్లలు ఆరోగ్యంగా జన్మించేందుకు దోహదపడుతుందన్నారు. మీ కోసం ఉత్తమం మీ బిడ్డకోసం ఉత్తమమైన ప్రధాన అంశాలను గమనించుకోవాలని, గర్భాదారణ సమయం నుంచి నిరంతరం వైద్యులను సంప్రదించుకుని ఆరోగ్య పరీక్షలు జరుపుకోవాలని ఆయన సూచించారు. పుట్టుకతో వచ్చే లోపాలను అధిగమించాలంటే ఆరు అంశాలపై ప్రతి తల్లి అవగాహన కలిగి ఉండాల న్నారు. విటమిన్లు, ఫోలిక్ యాసిడ్ తీసుకోవాలని వైద్యులను సంప్రదించి మందులను వాడాలని, సకాలంలో టీకాలను సకాలంలో వేయించుకోవాలని ఆరోగ్యక రమైన బరువు కలిగి ఉండేలా చూసుకోవాలని వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఆరోగ్య వంతమైన భవిష్యత్తును చిన్నారులకు అందించేందుకు ప్రతి ఒక్కరూ ఆయా అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.

## 20న జిల్లాకు ఏక సభ్యకమిషన్ రాక

అనంతపురం న్యూటౌన్, జనవరి 17 ప్రభాతవార్త

భారతదేశ అత్యున్నత న్యాస్థానం (పంజాబ్ రాష్ట్రం అండ్ ఇతరులు వి/ఎస్ దేవిందర్ సింగ్ అండ్ ఇతరులు ( సివిల్ అప్పీల్ నెంబర్ 2317 ఆఫ్ 2011) తేది 01.08.2024న వెలువరించిన తీర్పు అనుసరించి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాలలోని ఉప- వర్గీకరణపై విచారణ చేయడానికి రాజీవ్ రంజన్ మిశ్రా, ఐఎఎస్, (రిటైర్డ్) నేతృత్వంలో ఏకసభ్య కమిషన్‌ను నియమించడం జరిగిదని, ఏక సభ్య కమిషన్ ఈ నెల 20వ తేది అనంత పురం జిల్లాకు వస్తారని, ఉదయం 10 గుంటల నుంచి అనంతపురం రెవెన్యూ భవన్‌లో జిల్లా యంత్రాంగంతో, వివిధ ఉప కులాల సభ్యులు, సంఘాలతో సమావేశమైన వినతిపత్రాలు స్వీకరిస్తారని సోషల్ వెల్ఫేర్ డిడి ప్రతాప్ సూర్యనారాయణరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏక సభ్య కమిషన్ ఉమ్మడి అనంతపురం జిల్లాలోని షెడ్యూల్ కులాలకు సంబంధించి, వ్యక్తులు, సంఘాలు, సంస్థలు, నుండి అర్జీలు లేదా వినతిపత్రాలను స్వీకరించి పరిశీలన చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికను సమర్పించనున్నారన్నారు. ఈ కమిటీ రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వశాఖల్లో, విద్యా సంస్థలలో షెడ్యూల్ కులాల ఉపవర్గాల ప్రాతినిధ్యంనకు సంబంధించిన వినతులు పరిశీలించడం జరుగుతుందన్నారు. షెడ్యూల్ కులాలలోని వివవిధ ఉపవర్గాల సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యా పరంగా ఉన్న వెనుకబాటును పరిశీలన, కమిషన్‌కు నివేదించే వ్యక్తులు మ్మడి అనం తపురం జిల్లాకు చెందిన వారు అయివుండాలన్నారు. మెమో రాండం, వినతి పత్రాల ను ఆ రెండు అంశాలకు సంబందిం చిన వాస్తవాలను తగు ధృవీక రణ ఒరిజినల్ పత్రాలతో అందజేశాలన్నారు.

## వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి

### జిల్లా మలేరియా అధికారి ఓబులు



గ్రామంలో పర్యటిస్తున్న వైద్యస్బింది

బుక్కరాయసముద్రం, జనవరి 17 ప్రభాతవార్త

వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా మలేరియా అదికారి ఓబులు అన్నారు.శుక్రవారం బుక్కరాయసముద్రం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిదిలోని గోవిందపల్లి గ్రామ సచివాలయం పరిదిలోని జంతులూరు గ్రామం నందు డ్రై డే ఫ్రైడే కార్యక్రమానికి హాజం వ్వడం జరిగి ఒది.ఈ సందర్భంగ వారు మాట్లడుతూ దోమల పెరుగు అరికట్టితే వాటివల్ల వచ్చే వివిధ రకాల వ్యాదులను అరికట్టవచ్చునన్నారు .వైద్యసిబ్బ ంది గ్రామాల్లో ప్రతిరోజు పర్యటించి జనాభలో 10 రక్త నమూనాలు సేకరించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపాలన్నారు.ఇంటి పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ దోమల నివారణకు ఇంటి పరిసర ప్రాంతాల్లో వాడేసిన కొబ్బరిబొం డాలు, వాడకుండ వదిలేసిన కూలర్లు, పాతటైర్లు నివాసాలకు దూరం గా ఉంచుకోవాలన్నారు. దోమ తెరలు, వేపాకు పొగ వేయాల న్నారు. ఈ కార్యక్రమంలో వారి తోపాటు కమ్యూనీటి హెల్త్ ఆఫీసర్ మోహన్‌రావు, సబ్ యూనిట్ ఆఫీసర్ మద్దయ్య, సబ్‌యూనిట్ సూపర్వైజర్ శ్రీధర్‌మూర్తి, జానీరాజ్, వైద్యసిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.